కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : శనివారం, 4 మే 2024
సంపుటి: 14, సంచిక: 29, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## వీడియో కాన్ఫరెన్స్ వద్దు.. కోర్టులో విచారణకు హాజరవుతా: కవిత



న్యూఢిల్లీ మే 3(నిఘా న్యూస్): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత జ్యూడీషియల్ కస్టడీ మే 7వ తేదీతో ముగియనుంది. దీంతో ఆమెను అధికారులు కోర్టు ముందు హాజరుపరచనున్నారు. అయితే, తనను కోర్టుకు నేరుగా హాజరుపరచాలని.. వీడియో కాన్ఫరెన్స్ వద్దని కోర్టును కవిత కోరారు. ఈ మేరకు కోర్టుకు దరఖాస్తు చేసుకున్నారు. ఢిల్లీ -మిగతా 2వ పేజీలో

## ఎపిలో మోడీ ప్రచారం

ఈనెల 6, 8 తేదీలలో

చంద్రబాబు పవన్‌తో ఉమ్మడి ప్రచార సభలు



## కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి...

# తెలంగాణకు తెచ్చిందేమిటి?



### అబద్ధాల ప్రచారంలో మోడీ వాట్సాప్ యూనివర్సిటీని నడుపుతున్నారు

- గుజరాత్ అభివృద్ధికి లక్ష కోట్లు తరలింపు
- దేశంలో మిగతావాళ్లు మనుషులు కారా..!
- పదేళ్లుగా విభజన హామీలు తుంగలో తొక్కారు
- బిజెపి ఎజెండాలో రాజ్యాంగం, రిజర్వేషన్ల రద్దు
- రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలి
- ధర్మపురి సభలో సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

ధర్మపురి మే 3(నిఘా న్యూస్): పదేళ్లుగా మోడీ తెలంగాణకు చేసిందేవిరీ లేదని, రేపు మరేదో చేస్తారన్న ఆశా లేదని ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దుచేయడమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తోందని అన్నారు. అందుకే కులగణన, జనాభా లెక్కల సేకరణ గత పదేళ్లుగా చేపట్టలేదని రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండా మేరకు ముందుకు సాగుతోందని సిఎం విమర్శలు చేశారు. ధర్మపురిలో జరిగిన జనజాతర సభలో సిఎం మాట్లాడారు. పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ధర్మపురిలో నిర్వహించిన జనజాతర సభలో సీఎం ప్రసంగించారు. మోదీ వాట్సప్ యూనివర్సిటీని నడుపుతున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి మంత్రిగా ఉండి తెలంగాణకు ఏం తెచ్చారని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు, వరంగల్ రైల్వే కోచ్ ఏం చేశారని నిలదీశారు. అబద్దాల పోటి పెడితే బీజేపీ నేతలతో ఎవ్వరూ పోటీ పడలేరని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నేతలు అబద్దాలు చెప్పడంలో పీహెడీ చేశారని ఆరోపించారు. తెలంగాణకు ఏం చేయని బీజేపీ లక్షల -మిగతా 2వ పేజీలో



## కెసిఆర్‌కు బిగుస్తున్న... ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు

### కుటుంబ సభ్యులు పార్టీ వ్యవహారాలను చక్కబెట్టేందుకు పనిచేశాము

- ఫోన్ ట్యాపింగ్‌తో నేతలకు ఆర్థికంగా సహకరించే వారిని లొంగదీసుకున్నాము
- అధికార పార్టీ నగదు రవాణాకు ప్రణీత్ రావుతో సమన్వయం
- పదేపదే కెసిఆర్ పేరును ప్రస్తావించిన రాధాకిషన్ రావు




హైదరాబాద్ మే 3(నిఘా న్యూస్): టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్‌రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. రాధా కిషన్ రావు వాంగ్మూలంలో మాజీ సీఎం కేసీఆర్ పేరును పలుమార్లు ప్రస్తావించినట్టు తెలుస్తోంది. టాస్క్ ఫోర్స్ డీసీపీ నియామకంలో ప్రభాకర్ రావు పాత్ర కీలకమని వెల్లడిరచినట్టు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసులో తొలిసారి మాజీ సీఎం కేసీఆర్ పేరు వెలుగులోకి వచ్చింది. కేసీఆర్ కుటుంబ సభ్యులు, పార్టీలో సన్నిహితుల వ్యవహారాలను చక్కబెట్టేందుకు తాము పనిచేశామని రాధా కిషన్ రావు వెల్లడిరచారు. ఫోన్ ట్యాపింగ్ -మిగతా 2వ పేజీలో

## ఓటమి భయంతో జగన్ ఎదురు దాడి


ప్రకాశం జిల్లా ప్రచారంలో చంద్రబాబు విమర్శలు



ఒంగోలు మే 3 (నిఘా న్యూస్): ఈ ఎన్నికల్లో సింపతి కోసం సీఎం జగన్ ప్రాదేయపడుతున్నారని తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆయనకు ఓటమి భయం పట్టుకుందని అన్నారు. అందుకే ఎదురుదాడికి దిగుతున్నారని అన్నారు. ప్రజలకు కూడా తెలిసిపోయిందని -మిగతా 2వ పేజీలో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో... ప్రభాకర్ రావు అరెస్ట్‌కు అనుమతివ్వండి

నాంపల్లి కోర్టులో పోలీసుల పిటిషన్



హైదరాబాద్ మే 3(నిఘా న్యూస్) ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి నాంపల్లి కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. విదేశాల్లో ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును అరెస్టు చేయడానికి అనుమతివ్వాలని విజ్ఞప్తి చేశారు. సీఆర్పీసీ 73 ద్వారా అరెస్ట్ వారెంట్ జారీ చేయాలని కోరారు. ప్రస్తుతం ప్రభాకర్‌రావు అమెరికాలో ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం -మిగతా 2వ పేజీలో



## మమతా బెనర్జీ స్కాముల్లో దిట్ట

దర్యాప్తు సంస్థల తనిఖీల్లో కోట్లాది రూపాయల నగదు స్వాధీనం

ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీ

కోల్‌కతా మే 3(నిఘా న్యూస్): పశ్చిమ బెంగాల్‌లో మమత బెనర్జీ ప్రభుత్వం స్కామ్‌ల్లో రికార్డు సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. ఈ ప్రభుత్వంలో వివిధ రంగాల్లో స్కామ్‌లు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొంజి స్కామ్, బొగ్గు అక్రమ రవాణా స్కామ్, రేషన్ పంపిణీ స్కామ్, ఉద్యోగ నియామకాల స్కామ్‌లు ఈ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్నాయని ఆయన -మిగతా 2వ పేజీలో

## చంద్రబాబు పాపిష్టి కళ్లు... అవ్వా తాతలపై పడ్డాయి

- నిమ్మగడ్డతో ఫిర్యాదు చేయించి పెన్షన్ అడ్డుకున్నాడు
- చంద్రబాబు మేనిఫెస్టోలో కానరని పెన్షన్
- బాబు మేనిఫెస్టోలతో మేజిక్ చేస్తాడు
- ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో సిఎం జగన్ ప్రచారం



ఒంగోలు/గుంటూరు మే 3(నిఘా న్యూస్): ఏపీలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు కీలక దశకు చేరుకున్నాయి. అధికార ప్రతిపక్ష పార్టీలు మేనిఫెస్టో కూడా ప్రకటించిన -మిగతా 2వ పేజీలో

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ... దండె విఠల్ ఎన్నిక రద్దు

ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు తీర్పు

50వేల జరిమానా విధింపు



హైదరాబాద్ మే 3(నిఘా న్యూస్): భారత రాష్ట్ర సమితికి వరుసగా కష్టాలు కొనసాగుతున్నాయి.తాజాగా ఎమ్మెల్సీ దండె విఠల్ పై అనర్హతా వేటు పడిరది. భారాస ఎమ్మెల్సీ దండె విఠల్ ఎన్నికపై తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఎమ్మెల్సీగా ఆయన -మిగతా 2వ పేజీలో

## కేంద్రంలో కాంగ్రెస్ వస్తే... పాంచ్ న్యాయ్ పచ్చీస్ గ్యారంటీస్

తెలంగాణకు ప్రత్యేక మేనిఫెస్టో విడుదల

- విభజన హామీల అమలుకు కృషి
- ఎపీలో కలిసిన ఐదు మండలాలు వెనక్కి
- గాంధీభవన్‌లో విడుదల చేసిన దీపాదాస్ మున్షీ



హైదరాబాద్ మే 3(నిఘా న్యూస్): అసెంబ్లీ ఎన్నికలకు ఆరు గ్యారంటీలతో పాటు బోలెడన్ని హావిరీలతో మేనిఫెస్టో రిలీజ్ చేసిన కాంగ్రెస్ పార్టీ తాజాగా లోక్ సభ ఎన్నికలకు కూడా ప్రత్యేకంగా ఓ మేనిఫెస్టో రిలీజ్ చేసింది. జాతీయ కాంగ్రెస్ పాంచ్ న్యాయ్ పచ్చీస్ గ్యారంటీస్ పేరుతో ఓ మేనిఫెస్టో విడుదల చేసింది. దీన్ని తుక్కుగూడలో జరిగిన సభలో తెలుగులోనూ -మిగతా 2వ పేజీలో

## రాహుల్ నామినషన్‌కు హాజరైన రేవంత్

రాయ్‌బరేలీలో రాహుల్ నామినేషన్





లక్నో మే 3(నిఘా న్యూస్): సిఎం రేవంత్‌రెడ్డి రాయ్‌బరేలీకి వెళ్లారు. శుక్రవారం రాహుల్ గాంధీ ఉత్తర్‌ప్రదేశ్ లోని రాయ్‌బరేలీ లోక్‌సభ నియోజక వర్గ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. అందులో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. బేగంపేట విమానా శ్రయం నుంచి ప్రత్యేక విమానంలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో కలిసి ముఖ్యమంత్రి రాయ్‌బరేలీకి వెళ్లారు. సోనియాగాంధీ ఇటీవల రాజ్యసభ ఎంపిగా ఎంపికవ్వగా ఆమె పోటీ చేసే స్థానం రాయ్ బరేలీ నుంచి రాహుల్ గాంధీ బరిలో నిలుస్తున్నారు. అమేథీ నుంచి కిషోర్‌లాల్ శర్మను కాంగ్రెస్ బరిలో నిలిపింది.



## కేంద్రంలో సంకీర్ణం ఖాయం

- బిజెపికి 200కు మించి రావన్న సర్వేలు
- ఎన్నికలవగానే సింగరేణి ముంచడం ఖాయం
- సింగరేణిపై చాలా పెద్ద కుట్ర జరగబోతుంది : కేసీఆర్

రామగుండం మే 3 (నిఘా న్యూస్): సింగరేణి పై చాలా పెద్ద కుట్ర జరగబోతుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండంలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ మంచిగ ఉన్న సింగరేణిని ఒకప్పుడు ముంచిందే కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఇప్పుడు మరోసారి నరేంద్ర మోదీతో కలిసి రేవంత్ రెడ్డి సింగరేణిని ముంచేందుకు కుట్రలు పన్నుతున్నారని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు దీని గురించి ఆలోచించాలని కార్మికుల పక్షాన ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. మంచిగ ఉన్న -మిగతా 2వ పేజీలో



## వీడియో కాన్ఫరెన్స్ వద్దు.. కోర్టులో విచారణకు హాజరవుతా : కవిత

(మొదటిపేజీ తరువాయి)
మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవిత విచారణ ఖైదీగా తీహార్ జైల్లో జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారు. అయితే, గతంలో కస్టడీ ముగిసినప్పుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను అధికారులు కోర్టు ధర్మాసనం ఎదుట హాజరుపరిచారు . ఇప్పుడు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరుపరిచే అవకాశం ఉంది. దీంతో ఈ విచారణకు నేరుగా హాజరుపరచాలని కోరుతూ కోర్టు అప్లికేషన్ పెట్టుకున్నారు. ఈ కేసులో కవిత అరెస్టైనప్పటి నుంచి నాలుగుసార్లు కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు ధర్మాసనం పొడిగించింది. కోర్టుకు హాజరైన సందర్భంగా కుటుంబ సభ్యులను కలిసే అవకాశం ఏర్పడిరది. అయితే, గతంలో కోర్టులో విచారణకు హాజరైన కవిత విరీడియాతో మాట్లాడారు. ఈ చర్యపై ట్రయల్ కోర్టు జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తదుపరి విచారణకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుపరిచారు అధికారులు. కానీ, ఈసారి అలా చేయబోనని తనను నేరుగా కోర్టుకు హాజరు పరచాలని కోర్టును కోరారు ఎమ్మెల్సీ కవిత. మరి దీనిపై న్యాయస్థానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే తెలియాలి.

## మమతా బెనర్జీ స్కాముల్లో దిట్ట

(మొదటిపేజీ తరువాయి)
వివరించారు. 2004 నుంచి 2014 వరకు యూపీఏ ప్రభుత్వ హయాంలో 2జీ స్పెక్ట్రమ్ స్కామ్, కామన్వెల్త్ గేమ్స్ స్కామ్, చివరకు రక్షణ రంగంలో సైతం స్కామ్ జరిగిందని గుర్తు చేశారు. నాటి యూపీఏ ప్రభుత్వ బాటలోనే ఈ మమతా బెనర్జీ పయనిస్తుందని ఆరోపించారు. ఇక తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేతల నివాసాలపై కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు జరిపిన దాడుల్లో కోట్లాది రూపాయిల నగదు పట్టుబడిన విషయాన్ని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు.అయితే ఈ స్కామ్‌లపై విచారణ జరపాలని కోల్‌కతా హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. అయితే అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రం.. కేంద్రం దర్యాప్తు సంస్థ అధికారులపై ఆరోపణలు గుప్పిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి అత్యధిక స్థానాల్లో గెలిపించాలని ప్రజలకు ఈ సందర్భంగా మోదీ విజ్ఞప్తి చేశారు. అయితే ఇండియా కుటమిలోని పార్టీల్లోని నేతలకు దూర దృష్టి లేదని విమర్శించారు. మూడు దశాబ్దాల్లో గత ప్రభుత్వాలు కొత్త విద్య విధానాన్నే ప్రవేశ పెట్టలేదని చెప్పారు. కానీ తమ 10 ఏళ్ల పాలనలో దేశంలో అధునిక విద్యా విధానాన్ని ప్రవేశపెట్టామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. శుక్రవారం బిర్భం జిల్లాలోని అమోద్ పూర్‌లో బీజేపీ లోక్‌సభ అభ్యర్థులు దేబంత్ భట్టాచార్య, ప్రియా షాకు మద్దతుగా మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో... ప్రభాకర్ రావు అరెస్ట్‌కు అనుమతివ్వండి

(మొదటిపేజీ తరువాయి)
సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు నలుగురు పోలీసు అధికారులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. పోలీసు కస్టడీలో వారు చెప్పిన వివరాల ఆధారంగా ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న ప్రభాకర్‌రావు ఫోన్ ట్యాపింగ్‌లో కీలకంగా వ్యవహరించారని దర్యాప్తు బృందం గుర్తించింది. కేసు నమోద్కెన వెంటనే ఆయన విదేశాలకు వెళ్లిపోయారు. ఎక్కడ ఎయిర్ పోర్టుల్లో దిగినా పట్టుకునేందుకు వీలుగా ఇప్పటికే పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. రెడ్ కార్నర్ నోటీసు, ఇంటర్‌పోల్ అధికారులను దర్యాప్తు బృదం సంప్రదించాలంటే కోర్టు అనుమతించాల్సి ఉంటుంది. ఈనేపథ్యంలో సీఆర్పీసీ 73 ద్వారా అరెస్టు వారెంట్ జారీ చేయాలని పోలీసులు పిటిషన్‌లో పేర్కొన్నారు.

## కేంద్రంలో కాంగ్రెస్ వస్తే... పాంచ్ న్యాయ్ పచ్చీస్ గ్యారంటీస్

(మొదటిపేజీ తరువాయి)
విడుదల చేశారు. అయితే తెలంగాణకు ఏమి చేస్తారో ప్రత్యేకంగా మేనిఫెస్టో విడుదల చేయాలనుకున్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఏమేమి చేస్తామో వివరిస్తూ మేనిపెస్టోను విడుదల చేశారు. తెలంగాణ ప్రత్యేక మ్యానిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. ఐదు న్యాయాలు, తెలంగాణకు ప్రత్యేక హావిరీల పేరుతో దీన్ని రూపొందించారు. మ్యానిఫెస్టో తెలుగు ప్రతిని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ విడుదల చేశారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, కాంగ్రెస్ ముఖ్య నేతలు పాల్గొన్నారు. అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని మ్యానిఫెస్టో తయారు చేసినట్లు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఇందులో 23 అంశాలు చేర్చినట్లు చెప్పారు. కేంద్రంలో అధికారంలోకి రాగానే విభజన చట్టం హావిరీలు అమలు చేస్తామన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. యువత కోసం వివిధ యూనివర్సిటీలు తెస్తామన్నారు. మేడారం జాతరకు జాతీయ హెూదా కల్పిస్తామని చెప్పారు. సుప్రీం కోర్టు ప్రత్యేక బెంచ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయిస్తామని పేర్కొన్నారు. ఏపీలో కలిపిన 5 గ్రామాలను మళ్లీ రాష్ట్రంలో విలీనం చేస్తామన్నారు. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హెూదా కల్పిస్తామని తెలిపారు. నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు పెంచుతామని చెప్పారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రతి గడపకు మ్యానిఫెస్టోను తీసుకెళ్లాలని సూచించారు. ఈ క్రమంలో పార్లమెంట్ ఎన్నికల క్రమంలో తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక హావిరీలు ఇచ్చింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పాటు చేయనున్నట్లు మేనిఫెస్టోలో స్పష్టం చేసింది. ఇందులో హైదరాబాద్ టూ బెంగళూరు ఐటీ అండ్ ఇండస్ట్రియల్ కారిడార్ ముఖ్యమైనది. రాష్ట్ర అవసరాలు ఆలోచించి మరీ మేనిఫెస్టో తయారుచేశామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు, మేడారం జాతరకు జాతీయ హెూదా కల్పిస్తామని చెప్పారు. ఈ మేనిఫెస్టోను యువత, మహిళలు, రైతులు, కార్మికులకు న్యాయం జరిగేలా రూపొందించి నట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు. అన్నివర్గాలతో మాట్లాడి మేనిఫెస్టో తయారు చేశామని వెల్లడిరచారు. పాంచ్ న్యాయ్ పచ్చీస్ గ్యారంటీలో భాగంగా మేనిఫెస్టో తయారు చేసినట్లు మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసిందిని.. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు అనేక చర్యలు తీసుకుంటామని వివరించారు. తెలంగాణలో అంతర్జాతీయ ప్రమాణాలతో సాంస్కృతిక, వినోద కేంద్రం ఏర్పాటు , మేడారం జాతరకు జాతీయ హెూదా, గతంలో ఇచ్చిన హావిరీ మేరకు ఐటీఐఆర్ ప్రాజెక్టు ప్రారంభం, భద్రాచలం వద్ద ఏపీలో విలీనమైన 5 గ్రామాలను మళ్లీ రాష్ట్రంలో విలీనం వంటి హావిరీలు ఉన్నాయి. అలాగే 4 సైనిక పాఠశాలలు ఏర్పాటు, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు, కేంద్ర నిధులు నేరుగా స్థానిక సంస్థలకు అందేలా చూడటం, సౌరశక్తి ఉత్పత్తి ప్రోత్సాహం ఇస్తామని ప్రకటించారు. విభజన హావిరీలకు మేనిఫెస్టోలో ప్రాధాన్యత ఇచ్చారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం జరుపుతామని ప్రకటించారు.

# కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి... తెలంగాణకు తెచ్చిందేమిటి?

(మొదటిపేజీ తరువాయి)
కోట్ల నిధులు గుజరాత్ కు తీసుకెళ్లారని ఆరోపించారు. పదేళ్లు ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి రావాలని 400 సీట్లు కావాలని అడుగుతున్నారని చెప్పారు. ఆ 400 సీట్లు రాజ్యాంగాన్ని మార్చడం కోసమే అడుగుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తుందని అందుకే 8 రాష్ట్రాల ప్రభుత్వాలను పడగొట్టారని తెలిపారు. 2021లో ఎందుకు జనాభా లెక్కలు చేయలేదని ప్రశ్నించారు. రిజర్వేషన్లు రద్దు చేసే అధికారం వీరికు ఎవరిచ్చారని నిలదీశారు. గాంధీ కుటుంబానికి పదవులపై వ్యామోహం లేదని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే కానీ రిజర్వేషన్లు ఉండవని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచడమే కాకుండా బలహీనవర్గాల కులగణన కాంగ్రెస్ చేస్తుందని చెప్పారు. రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నేతకాని కార్పొరేషన్, సింగరేణి సమస్యలు పరిష్కరిస్తామని హావిరీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఓటు అడిగే న్కెతిక హక్కు లేదన్నారు. పోటీ చేసే అభ్యర్థి లేక ధర్మపురి ప్రజలు తిరస్కరించిన కొప్పుల ఈశ్వర్‌నే మళ్లీ ఎంపీ అభ్యర్థిగా భారాస నిలబెట్టిందని ఆక్షేపించారు. భాజపా నేతలు నోరు తెరిస్తే అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. మోదీ వాట్సాప్ వర్సిటీలో అన్నీ అబద్దాలే ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్లు దేశ ప్రధానిగా ఉన్న మోదీ, ఐదేళ్లు కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. విభజనచట్టంలో సోనియాగాంధీ ఇచ్చిన బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని కాలగర్భంలో కలిపేశారన్నారు. కాజీపేటకు ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని లాతూర్‌కు తరలించుకు పోయారని ఆరోపించారు. నాలుగువేల మెగావాట్ల



సామర్థ్యంలో ఎన్‌టీపీసీ విద్యుత్ ఉత్పత్తి సంస్థను నిర్మించాల్సింది. పదేళ్లలో 1600 మెగావాట్లతో నిర్మించారు. రంగారెడ్డి జిల్లాకు ఐటీఐఆర్ కారిడార్‌ను సోనియాగాంధీ ఇస్తే దానిని రద్దు చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించకుండా మొండి చేయి చూపించారు. గిరిజన యూనివర్సిటీ, ఐఐటీ, ఐఐఎం ఇలా చెప్పుకొంటూ పోతే పెద్ద జాబితానే ఉంది. గుజరాత్‌కు మాత్రం బుల్లెట్ రైలు, సబర్మతి రివర్ ఫ్రంట్ తీసుకెళ్లారు. రూ.లక్ష కోట్ల నిధులు తరలించుకు పోయారు. గుజరాత్‌లో ఉన్నవారేనా, తెలంగాణలోఉన్న వాళ్లు మనుషులు కాదా ఈ రాష్ట్రంపై భాజపా నేతలు సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. కులగణన చేపట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా కుట్ర చేస్తోంది. 400 సీట్లు గెలిస్తే లోక్‌సభలో మూడో వంతు మెజార్టీతో రిజర్వేషన్లు రద్దు చేస్తారు. రిజర్వేషన్ల రద్దుకు దేశంలోని 50శాతం రాష్ట్రాలు ఆమోదించాలి. అందుకే 8 రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలను పడగొట్టి భాజపా ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రిజర్వేషన్లు పెంచేందుకు దోహదపడుతుంది‘ అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ పైనా విమర్శలు గుప్పించారు. తెలంగాణ సంపదను దోచు కున్నారని అన్నారు. ఆయన, ఈయన కలిసి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కులగొ ట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణకు బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు. పాలకుర్తి లిఫ్ట్, రామగుండంలో 800 యూనిట్ల పవర్ జనరేషన్, నేతకాని కార్మికులకు కార్పోరేషన్, మంచిర్యాలలో మల్టీస్పెషలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని తెలిపారు. వంశీని రెండు లక్షల ఓట్ల మెజారిటీతో గెలిపించండని కోరారు. కార్మికుల కోసం కాకా ఎంతో చేశారని అన్నారు. స్పీకర్ పదవికే శ్రీపాదరావు వన్నె తెచ్చారని గుర్తు చేశారు. విలువలతో కూడుకున్న రాజకీయం చేశారని తెలిపారు. కొప్పుల ఈశ్వర్ కు ఓటు అడిగే న్కెతక హక్కు లేదని ఆరోపించారు.

# ఎపిలో మోడీ ప్రచారం

**అమరావతి మే 3(నిఘా న్యూస్) :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ప్రధాని రెండు రోజుల పాటు రాష్ట్రంలో ప్రచారం చేయనున్నారు. ఈనెల 6, 8 తేదీలలో ప్రధాని మోదీ, టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు , పవన్ కళ్యాణ్‌ల ఉమ్మడి ప్రచార సభలు నిర్వహించ నున్నారు. ఈనెల 6వ తేదీ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజమండ్రి ఎయిర్ పోర్టుకు మధ్యాహ్నం మూడు గంటలకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వేమగిరి చేరుకుని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌తో కలిసి ఎన్నికల సభలో పాల్గొంటారు. 6వ తేదీ సాయంత్రం 5 గంటల 45 నిమిషాలకు విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు ప్రధాని వెళ్లనున్నారు. సాయంత్రం 5 :55 గంటలకు అనకాపల్లి చేరుకొని బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్‌కు మద్దతుగా మోదీ ప్రచారం చేస్తారు. ఈ సభలో మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ప్రసంగించ నున్నారు. అలాగే ఈనెల 8వ తేదీన బుధవా రం మధ్యాహ్నం 2 గంటలకు తిరుపతికి మోదీ చేరుకుంటారు. పీలేరు అసెంబ్లీ పరిధిలో కలికిరి సభ ప్రాంగణం వద్దకు మధ్యాహ్నం 3 గంటలకు రానున్న ప్రధాని రాజంపేట బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి, ఇతర అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయనున్నారు. మోదీ సభలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు సభలో పాల్గొననున్నారు. 8న సాయంత్రం 4 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు వెళ్లనున్నారు. సాయంత్రం 5 గంటలకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్దకు మోదీ రానున్నారు. ఇందిర గాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ఎన్డీఏ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు రోడ్ షోలో పాల్గొననున్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్సీ... దండె విఠల్ ఎన్నిక రద్దు

(మొదటిపేజీ తరువాయి)
ఎన్నిక చెల్లదని ప్రకటించింది. కాంగ్రెస్ నేత పాతిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపి విఠల్ ఎన్నికను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆయనకు రూ.50 వేల జరిమానా విధించింది. ఆదిలాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి భారాస ఎమ్మెల్సీగా 2022లో దండె విఠల్ ఎన్నికయ్యారు. అయితే, తాను నామినేషన్ ఉపసంహరించు కోలేదని, తన సంతకాలు ఫోర్జరీ చేశారని పాతిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అప్పట్లోనే హైకోర్టును ఆశ్రయించారు. విఠల్ ఎన్నిక చెల్లదంటూ ప్రకటించాలని కోర్టును కోరారు. ఫోర్జరీని తేల్చేందుకు పత్రాలను కేంద్ర ఫోరెన్సిక్ లేబొరేటరికీ పంపించాలని కోరారు. అనంతరం దీనిపై ఇరుపక్షాల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం విఠల్ ఎన్నికను రద్దు చేస్తూ శుక్రవారం తీర్పు వెల్లడిరచింది.ఆదిలాబాద్ స్థానిక సంస్థల స్థానం నుంచి దండె విఠల్ ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నిక చెల్లదని కాంగ్రెస్ నేత పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు విన్న హైకోర్టు దండె విఠల్ ఎన్నిక చెల్లదని తీర్పు ఇచ్చింది. 2021లో ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక జరిగింది. అప్పుడు బీఆర్ఎస్ అధికారిక అభ్యర్థిగా కేసీఆర్ దండె విఠల్ ను ఖరారు



చేశారు. ఈ పేరుతో విబేధించిన అప్పటి బీఆర్ఎస్ నేత పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఇండిపెండెంట్ గా నామినేషన్ దాఖలు చేశారు. అయితే నామనేషన్ల ఉపసంహరణ సమయంలో ఆయన పేరుతో ఉపసంహరణ దరఖాస్తు వచ్చిందని చెప్పి ఆయన నామినేషన్ పత్రాలను ఉపసంహరించేశారు రిటర్నింగ్ అధికారి. కానీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి తాను నామినేషన్ ఉపసంహరించుకోలేదని తన సంతకం ఫోర్జరీ చేసి ఉపసంహరించినట్లుగా ప్రకటించారని కోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘంగా విచారణ జరిపిన న్యాయస్థానం నామినేషన్ ఉపసంహరణ పత్రాలపై సంతకం పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డిది కాదని తేల్చి ఎన్నిక చెల్లదని తీర్పు ఇచ్చింది. 2021 ఎమ్మెల్సీ ఎన్నికల్లో దండె విఠల్ ఏకపక్ష విజయం సాధించారు. ఆదిలాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పోటీ చేసి 667 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొత్తం ఓట్లలో దండే విఠల్ 742 ఓట్లశాతం తెచ్చుకున్నారు. ఆదిలాబాద్ లో మొత్తం ఓట్లు 860. అందులో చెల్లిన ఓట్లు 810, చెల్లని ఓట్లు 45 ఉన్నాయి. స్వతంత్ర అభ్యర్థి పెందూరి పుష్పరాణి 75 ఓట్లకే పరిమితమయ్యారు. పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి నామినేషన్ ఉపసంహరణతో అసలు వివాదం ప్రారంభమయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన గెలిచిన ఇద్దరు ఎమ్మెల్సీలు రాజీనామాలు చేయడంతో వారి స్థానంలో ఎన్నికలు జరుగుతున్నాయి. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక ఇప్పటికే పూర్తయింది. కోడ్ కారణగా కౌంటింగ్ వాయిదా పడిరది. వరంగల్, నల్లగొండష ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి నోటిఫికేషన్ వచ్చింది. రెండో తేదీ నుంచి నామినేషన్లు స్వీకరిస్తున్నారు. కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్న పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఇంకా అభ్యర్థులను ఖరారు చేయలేదు.

## ఓటమి భయంతో జగన్ ఎదురు దాడి

(మొదటిపేజీ తరువాయి)
అన్నారు. పొదిలిలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. గిద్దలూరు చెత్త మార్కాపురంలో బంగారం అవుతుందా అని ప్రశ్నించారు. శేషాచలం స్మగ్లర్ చెవిరెడ్డి కావాలా, ప్రజానాయకుడు మాగుంట కావాలో తెలుసుకోవాలని కోరారు. పింఛన్లు మొదలుపెట్టింది తెలుగుదేశం పార్టీనే అని తెలిపారు. పింఛన్ రూ. 200 నుంచి రూ. 2000 చేసిన ఘనత తమ పార్టీదని తెలిపారు. పింఛన్ల పంపిణీ విషయంలో సీఎస్ జవహర్ వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని మండిపడ్డారు. తండ్రి, బాబాయి చావును అడ్డుపెట్టుకొని గత ఎన్నికల్లో జగన్ పోటీ చేసి గెలిచారని చెప్పుకొచ్చారు. 2014 మంచి 2019 వరకు వెలిగొండ ప్రాజెక్టు పనులను పరిగెత్తించానని తెలిపారు. నీళ్లు లేని వెలిగొండ ప్రాజెక్టుకు జగన్ రిబ్బన్ కట్ చేశారని ఎద్దేవా చేశారు. 2024లో వెలిగొండ ప్రాజెక్టు పూర్తిచేసి మార్కాపురం, పొదిలి ప్రాంతాలకు సాగు, తాగునీరు అందిస్తానని హావిరీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం చెప్పారు. మార్కాపురాన్ని జిల్లాగా చేస్తానని చంద్రబాబు హావిరీ ఇచ్చారు.

## కెసిఆర్‌కు బిగుస్తున్న... ఫోన్ టాపింగ్ ఉచ్చు

(మొదటిపేజీ తరువాయి)
ద్వారా ప్రణీత్‌రావు వెల్లడిరచే వివరాల ఆధారంగా రాజకీయ నేతలతో పాటు వారికి ఆర్థికంగా సహాయం చేసే వారిని లొంగదీసుకున్నామని తెలిపారు. సివిల్ తగాదాల్లో సెటిల్మెంట్ చేస్తూ ఎన్నికల సమయంలో వారి నగదును అడ్డుకున్నామని రాధా కిషన్‌రావు తెలిపారు. బీఆర్ఎస్‌కు చెందిన నగదు తరలింపులో తాము సహకరించినట్టు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు వెల్లడిరచారు. 2017 లో ఎస్పీగా ప్రమోషన్ వచ్చిన తర్వాత టాస్క్‌ఫోర్స్ డీసీపీగా నియమించడంలో ప్రభాకర్ రావు పాత్ర కీలకమని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలు చక్కదిద్దేందుకే తనను ఏరీ కోరి టాస్క్ ఫోర్స్ డీసీపీగా నియమించినట్టు వెల్లడిరచారు. టాస్క్ ఫోర్స్ డీసీపీగా నియామకం తర్వాత కేసీఆర్ అత్యంత సన్నిహితుల కార్యకలాపాలను చెక్కబెట్టేవాడినని రాధా కిషన్ రావు తెలిపారు. అధికార పార్టీ నగదు రవాణాకు ప్రణీత్ రావుతో సమన్వయం చేసుకోవాలని ప్రభాకర్ రావు ఆదేశాలు ఇచ్చేవాడని వెల్లడిరచారు. కేసీఆర్‌కు లబ్ధి చేకూరేలా ప్రభాకర్ రావు ప్రత్యేక పనులు తనకు అప్పగించే వాడన్నారు. అడిషనల్ ఎస్పీ భుజంగరావు ప్రతి విషయాన్ని ప్రగతిభవన్‌లో కేసీఆర్‌కు స్వయంగా వెళ్లి సమాచారం ఇచ్చేవాడని రాధా కిషన్ రావు వెల్లడించినట్టు తెలుస్తోంది.

## చంద్రబాబు పాపిష్టి కళ్లు... అవ్వా తాతలపై పడ్డాయి



(మొదటిపేజీ తరువాయి)
నేపథ్యంలో ప్రస్తుతం చర్చంతా మేనిఫెస్టోలోని హావిరీల విరీదనే జరుగుతోంది. ప్రస్తుతం ఉన్న పథకాలకే నగదు పెంచి వైసీపీ మేనిఫెస్టో రూపొందించగా, సూపర్ 6 అంటూ జనాకర్షక పథకాలతో మేనిఫెస్టో రూపొందించారు చంద్రబాబు. ఈ క్రమంలో సీఎం జగన్ కూటమి మేనిఫెస్టో విరీద ఘాట్కెన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు పెన్షన్ హావిరీని మేనిఫెస్టో నుండి అప్పుడే ఎత్తేశారని, చంద్రబాబు మేనిఫెస్టో మాయలను నమ్మొద్దని అన్నారు. సూపర్6 పేరుతో మొదట మినీ మేనిఫెస్టో ప్రకటించిన చంద్రబాబు, ఆ తర్వాత కూటమి ఉమ్మడి మేనిఫెస్టోలో పెన్షన్ హావిరీని 5వ పేజీకి షిఫ్ట్ చేశాడు. కాగా, నిన్న ఇచ్చిన ఒక పత్రికా ప్రకటనలో సూపర్6 హావిరీల్లో పెన్షన్ హావిరీ లేకపోవడాన్ని ఉద్దేశిస్తూ జగన్ ఈ వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు మేనిఫెస్టో మాయలను నమ్మొద్దని, గతంలో చంద్రబాబు ఇచ్చిన హావిరీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు.ఒక్క నెల ఓపిక పడితే, మళ్ళీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తానని, పెన్షన్ మళ్ళీ ఇంటికే వస్తుందని జగన్ అన్నారు. చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని నిద్రలేపినట్టేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పల్నాడు జిల్లా పెదకూరపాడు క్రోసూరు సెంటర్‌లో బహిరంగ సభలో మాట్లాడుతూ చంద్రబాబు మూడు సార్లు సీఎంగా పనిచేశారని చెప్పుకుంటారు.. చంద్రబాబు పేరు చెబితే ఒక్క మంచ్కెనా గుర్తొస్తుందా? అంటూ ప్రశ్నించారు. చంద్రముఖి నిద్ర లేస్తే గతంలోలాగే విరీ రక్తం తాగేందుకు ఇంటింటికీ వస్తుంది. బాబు మోసాలను ఓడిరచడానికి, పేదలను గెలపించడానికి, విలువలు, విశ్వసనీయతకు ఓటు వేయడానికి విరీరంతా సిద్ధమేనా, విరీరు జగన్‌ను నమ్మి అధికారం ఇచ్చినందువల్ల గత ఐదేళ్లలో ప్రతి ఒక్క రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తేగలిగాం‘ అని సీఎం జగన్ పేర్కొన్నారు.

విరీ బిడ్డ జగన్ 66 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాడు. లంచాలు, వివక్ష లేకుండా ఇంటి వద్దకే పెన్షన్ ఇస్తున్నాం. చంద్రబాబు పాపిష్టి కళ్లు అవ్వాతాతలపై పడ్డాయి. నిమ్మగడ్డతో ఫిర్యాదు చేయించి పెన్షన్ అడ్డుకున్నాడు. బాబు హయాంలో పెన్షన్ల కోసం జన్మభూమి కమిటీలకు లంచాలు ఇవ్వాల్సివచ్చేది. చంద్రబాబు చేసిన పనివల్లే అవ్వాతాతలు ఎండలో బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన పని లేదు.. ఎవరి చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా పెన్షన్లు ఇచ్చాం. అవ్వాతాతలకు ఇంటికే రూ.3000 పెన్షన్ పంపించాం అని సీఎం జగన్ పేర్కొన్నారు. పెన్షన్ల విషయంలో అవ్వాతాతలకు అన్యాయం జరిగింది. ఆ నెపాన్ని కూడా దుర్మార్గ చంద్రబాబు మనపై నెడుతున్నాడు. పెన్షన్ల విషయంలో రాజకీయం జరుగుతోంది. విరీ జగన్ అధికారంలో ఉంటేనే.. పెంచిన అమ్మ ఒడి. విరీ జగన్ అధికారంలో ఉంటేనే.. కాపునేస్తం, ఈబీసీ నేస్తం. విరీ జగన్ అధికారంలో ఉంటేనే.. ఆసరా, చేయూత, సున్నా వడ్డీ. విరీ జగన్ అధికారంలో ఉంటేనే.. రైతు భరోసా, సున్నావడ్డీ. చంద్రబాబు చేసేవన్నీ మాయలు, కుట్రలు. అప్పుడే సూపర్ సిక్స్‌లో పెన్షన్ హావిరీని ఎత్తేశాడు. చంద్రబాబును నమ్మడమంటే.. చంద్రముఖిని నిద్ర లేపడమే.. లకలకా లకలకా అంటూ పసుపుపతి రక్తం తాగుతాడు అంటూ సీఎం జగన్ దుయ్యబట్టారు.

# కేంద్రంలో సంకీర్ణం ఖాయం

(మొదటిపేజీ తరువాయి)
సింగరేణిని ఒకప్పుడు ముంచిందే కాంగ్రెస్ పార్టీ అని కేసీఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర అప్పులు తెచ్చి సింగరేణిని నష్టాల్లోకి పంపించి, దాన్ని మునగొట్టిందే కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. వాస్తవానికి సింగరేణి మన తెలంగాణ ఆస్తి అని వంద శాతం మనకే ఉండేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర అప్పు తెచ్చి సింగరేణిని నష్టాల్లోకి పంపించి, ఆ అప్పు తిరిగి చెల్లించలేక 49 శాతం వాటాను కేంద్ర ప్రభుత్వానికి అప్పజెప్పిందే ఈ దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. ఇది కాంగ్రెస్ పార్టీ చరిత్ర అని పేర్కొన్నారు. అదే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కార్మికులకు ఎన్నో లాభాలు తెచ్చామని తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి 19 వేల మంది పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చామని సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( సిమ్స్ )పేరు మీద మెడికల్ కాలేజీ పెట్టుకున్నాం. ఆ మెడికల్ కాలేజీలో ఐదు శాతం కార్మికుల పిల్లలకే సీట్లు వచ్చేలా చేసుకున్నామని తెలిపారు. కానీ ఇప్పుడు సింగరేణికి పెద్ద ప్రమాదం రాబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని నదులను కేంద్రానికి అప్పజెబుతుంటే ఈ ముఖ్యమంత్రి సప్పుడు జేయడని కేసీఆర్ విమర్శించారు. కృష్ణానదిని తీసుకెళ్లి కేఆర్ఎంబీకి అప్పజెప్పిండని అన్నారు. ఇచ్చంపల్లి దగ్గర ప్రాజెక్ట్ కట్టి గోదావరి నీటిని తమిళనాడు, కర్ణాటకకు ఇస్తానని ప్రధాని అంటుంటే ఈ ముఖ్యమంత్రి సప్పుడు లేదని మండిపడ్డారు. అదే తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ప్రధాని మోదీ ఇదే ప్రతిపాదన తెచ్చిండని తెలిపారు. అయితే.. కేసీఆర్ బతికి ఉండగా గోదావరి నీళ్లు తీసుకెళ్తే ఒప్పుకోనని చెప్పానని పేర్కొన్నారు. కానీ ఇవాళ ఈ ముఖ్యమంత్రి మౌనం వెనుక ఉన్న మతలబు ఏంటనేది ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. గోదావరి నది మన బతుకు.. దాన్నే తీసుకెళ్తా అంటే కాంగ్రెస్ గానీ, ముఖ్యమంత్రి గానీ ఎవరూ కూడా నోరు తెరిచి మాట్లాడే పరిస్థితి లేదని మండిపడ్డారు.

ఇక్కడ ఉన్న ముఖ్యమంత్రి ప్రధానిని బడే భాయ్ అని అంటాడు. గుజరాత్ మోడల్ తెస్తా అంటడు. కానీ ఆ గుజరాత్‌లో పేదల సంక్షేమం చూడరు. అక్కడ పెట్టుబడిదారుల రాజ్యమే తప్ప కార్మికులు, ప్రజలకు మాట్లాడే హక్కులు కూడా లేవు. ‘ అని కేసీఆర్ అన్నారు. ఇక మోదీ చోటే భాయ్, అదే భారత దేశాన్ని మింగుతున్న అదానీ, ఇదే ముఖ్యమంత్రి పోయి స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఆదానీకి గేట్లు తెరిచి వచ్చిండు ఆదానీ మీరు తెలంగాణకు రండి.. నాలుగు చేతులతో దోచుకోండి అని సంతకాలు కూడా పెట్టి పిలిచివచ్చిండు. పార్లమెంటు ఎన్నికలు అవ్వడమే ఆలస్యం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి కలిసి సింగరేణిని ఊడగొడతరు. ఇది నిజమా కాదా అని ఇంటికి వెళ్లినంక చర్చ జేయండి. రాబోయే రోజుల్లో ఉన్న సింగరేణిని ఊడగొట్టి ఆదానీకి అప్పగిస్తే మన కార్మికుల నోట్లో మట్టి మన ప్రజల నోట్లో మట్టి. మొత్తం సింగరేణి ప్రాంతాల్లోని ప్రజల బతుకులు బొగ్గు అయ్యే పరిస్థితి ఉంటుంది. సింగరేణి కార్మికులు ఈ మాటను చైతన్యంతో ఆలోచించాలి. ఇది చాలా ప్రమాదం. ఇవాళ మీరు పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌ను గెలిపిస్తే నేను కూడా ఏం చేయలేను. నావల్ల కూడా ఏం కాదు. సింగరేణిని కాపాడుకోవాలంటే బొగ్గు గని కార్మికుల పక్షాన ఉన్న కొప్పుల ఈశ్వర్ గెలవాలని అన్నారు. కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమే కేసీఆర్



సంచలన వ్యాఖ్యలు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమే అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి 200 సీట్లు వచ్చే పరిస్థితి లేదని వార్తలు వస్తున్నాయని కేసీఆర్ తెలిపారు. బీజేపీకి 200 సీట్లు రావు అని వార్తలు వస్తున్నాయి. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం రాబోతోంది. 14 నుంచి 15 సీట్లు గెలిస్తే సింగరేణిని కాపాడుకుంటాం. నదులును కాపాడుకునే అవకాశం ఉటుంది. బీఆర్ఎస్ ఎంపీ గెలుపులోనే తెలంగాణ గెలుపు ఉన్నది. అరచేతిలో వైకుంఠం చూపించి ఆరు గ్యారెంటీలని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాతపెట్టే సమయం వచ్చింది. బీఆర్ఎస్ బలంగానే ఉంటేనే కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు నెరవేరుస్తది. సాధించుకున్న తెలంగాణలో ప్రాజెక్టులు కట్టుకున్నాం. సింగరేణిని కాపాడుకున్నాం. పేదలను ఆదుకున్నాం. కానీ అక్రమాలు చేసిన కాంగ్రెస్ ఎక్కువ కాలం ఉండదు.

# గాజువాక మేనిఫెస్టో ఆవిష్కరించిన మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, మే 3 (నిఘా న్యూస్):** యువకులు, విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే దేశం బాగుపడుతుందని అంటారు. రాజకీయాల్లోకి వచ్చినా అందరూ రాణించలేరు. అనుభవం తక్కువ వున్నా, అందరికన్నా భిన్నంగా ఆలోచించి, అందరి మన్నలలు అందుకున్న సార్ వాడే అసలైన నాయకుడు. అదే గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్. గాజువాక బరిలోకి లేటుగా వచ్చినా లేటెస్ట్ ఆలోచనలతో ప్రజలను ఆకట్టుకుంటున్న నాయకుడిగా కొద్దికాలంలోనే పేరు తెచ్చుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే పార్టీల అధినేతలు తాము గెలిస్తే రాష్ట్ర అభివృద్ధికి తామేం చేస్తామన్నది ఎన్నికల మేనిఫెస్టోలో తెలియజేస్తూ ఉంటారు. పార్టీ అధినేతల ఆలోచనల మేరకే మేనిఫెస్టోలు తయారవుతున్న భారత దేశంలో వీటన్నిటికీ భిన్నంగా, నియోజకవర్గ స్థాయిలో లోకల్ మేనిఫెస్టో విడుదల చేయాలన్న సరికొత్త ఆలోచనకు మంత్రి అమర్నాథ్ తెర తీశారు. వచ్చిన ఈ ఆలోచనను వెంటనే అమల్లోకి తీసుకువచ్చారు. గాజువాక నియోజకవర్గం లోని ప్రతి ప్రాంతానికి వెళ్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజలు ఏం కోరుకుంటున్నారు, నియోజకవర్గం లోని దీర్ఘకాలిక సమస్యలు ఏమిటి? యువత భవితకు తాను చూపించాల్సిన మార్గం ఏమిటి, వంటి అనేక ప్రశ్నలకు ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించి లోకల్ మేనిఫెస్టోని తయారుచేసి అమర్నాథ్ భారత ఎన్నికల్లో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ఇక్కడ ఒక ఆసక్తికరమైన విషయం ఏంటంటే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే మేనిఫెస్టో విడుదల చేశారు. ఆ తర్వాత ఎమ్మెల్యే అభ్యర్థులు ఎవరైనా తమకు తాముగా రూపొందించుకున్న లోకల్ మేనిఫెస్టోలు విడుదల చేయడానికి సాహసించరు. కానీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆ స్వేచ్ఛను అమర్నాథ్ కి ఇచ్చారు. కాబట్టే ఈ ఎన్నికల్లో అందరికీ భిన్నంగా అమర్నాథ్ మేనిఫెస్టో విడుదల చేశారు. అమర్నాథ్ రూపొందించిన లోకల్ మేనిఫెస్టోను స్థానిక పార్టీ ప్రధాన కార్యాలయంలో గురువారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆవిష్కరించారు. ఈ మేనిఫెస్టోలో ప్రధాన అంశాలు ఇలా ఉన్నాయి. గాజువాక నియోజకవర్గంలోని సుమారు మూడు లక్షల 30 వేల మంది ఓటర్లు ఉన్నారని వారికి ప్రతినిధిగా ఇక్కడ సమస్యలను చట్టసభలలో మాట్లాడాల్సిన అవసరం తనపై ఉందని, అందుకే ప్రజల చేత, ప్రజల వలన, ప్రజల కోసం ఏర్పడిన అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో మేనిఫెస్టో రూపకల్పనలో ప్రజలను భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో ఈ కొత్త ప్రయోగం చేస్తున్నామని అమర్నాథ్ చెప్పారు. ఈ మేనిఫెస్టో తయారు చేసే ముందు నియోజకవర్గంలోని అనేక వర్గాల వారితో, రిటైర్డ్ అధికారులతో సమావేశమై పరిస్థితులు తెలుసుకున్నానని చెప్పారు. 1960 నుంచి 70 వరకు వ్యవసాయ ప్రాంతంగా ఉన్న గాజువాక, అంచలంచలుగా పారిశ్రామిక వాడగా రూపుదిద్దుతుందని అమర్నాథ్




తెలియజేశారు. రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద నియోజకవర్గంగా గుర్తింపు పొందిన గాజువాకలో కాలుష్యం పెరిగిపోయిందని దీని వలన ప్రజల ఆరోగ్య పరిస్థితిలో గణనీయంగా దెబ్బతింటున్నాయని, నాణ్యమైన జీవితాన్ని గడిపే అవకాశం లేకుండా పోయిందని అమర్నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే, గాజువాకలో వాణిజ్య రంగం దెబ్బతింటుందని, తలసరి ఆదాయం గణనీయంగా తగ్గుతుందని అమర్నాథ్ చెప్పారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పనతో పాటు, తక్కువ కాలుష్యంతో కూడిన కంపెనీలను గాజువాక తీసుకువచ్చి, ఇతర నగరాలకు దీటుగా గాజువాకను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఉన్నామని ఆయన చెప్పారు. తన తాత అప్పన్న, గాజువాకను పారిశ్రామిక వాడగా రూపొందించడానికి పునాది వేశారని, తన తండ్రి గురునాథరావు పారిశ్రామిక వాడను అభివృద్ధి చేశారని, ఇప్పుడు తాను దీంతోపాటు యువత భవిష్యత్తుకు బంగారు బాట వేయటానికి అనేక ఆలోచనలతో విజయ వారధి పేరుతో ముందుకు వచ్చానని అమర్నాథ్ వివరించారు. తనను గెలిపిస్తే గాజువాకలో పారిశుధ్యం, వీధి దీపాలు, రోడ్ల అభివృద్ధికి సంబంధించి మూడు నెలల్లో ఆడిట్ చేసి, వీటిని అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఆయా సామాజిక వర్గాల వారికి కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తామని చెప్పారు. కాగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున తన పోరాటాన్ని కొనసాగిస్తానని అమర్నాథ్ చెప్పారు. ప్రైవేటీకరణకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు, ఎప్పుడూ వ్యతిరేకమేనని దీనిపై ఎటువంటి పోరాటాలకైనా తాము సిద్ధంగా ఉంటామని అమర్నాథ్ స్పష్టం చేశారు.

## జెండా పల్లిలో బిఆర్ఎస్ ప్రచారం



**తూప్రాన్, మే 3 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని నాగులపల్లి జండాపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ప్రచారాన్ని గడపగడపకు కరపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా మండల నాయకులు బాబుల్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిలిందని 10 నిమిషాలు పాటు కరెంటు పోలేదని రైతులకు రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సకాలంలో అందాయని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వారి పథకాలు అందని ద్రాక్షగానే ఉండిపోయాయని ఏ గడపకు, ఏ ఇంటికి వెళ్లినా ఈసారి మాత్రం కారు గుర్తుకు ఓటు వేస్తామని మహిళలు తెలిపారని బాబుల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్వామి గౌడ్, జనార్దన్, హరీష్, రాజు, జయరాం, తదితర కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## బ్రాహ్మణపల్లిలో నీలం మధును గెలిపించాలని ప్రచారం



**తూప్రాన్, మే 3 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ బ్రాహ్మణపల్లిలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారాన్ని నిర్వహించారు. వారు ఈ సందర్భాన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను అమలుపరిచిందని ఇందులో ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, 500కు గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర సంక్షేమ పథకాలను అమలు పరిచిందని చెప్పుకొచ్చారు. జరుగుతున్న ఈ పార్లమెంట్ ఎన్నికల తరువాత తెలంగాణ రైతాంగానికి రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చాడని ఇప్పుడు జరుగుతున్న ఎంపీ ఎలక్షన్లో ప్రజల వద్దకు వెళ్లి చేయి గుర్తుకు ఓటు వేసి నీలం మధును లక్ష మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో వెంకటాపూర్ కార్యకర్తలు, బ్రాహ్మణపల్లి కార్యకర్తలు మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

## గూడూరులో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

### రాష్ట్ర నాయకుడు చక్రధర్ రెడ్డి



**ముస్తాబాద్, మే 3 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని రాష్ట్ర నాయకుడు చక్రధర్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు.తదుపరి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కార్మికుల దగ్గరకు వెళ్ళి వారితో మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజలు ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా ఉన్న ఊరిలో ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఉపాధి కల్పించిన ఘనత కాంగ్రెస్ దేనని పేర్కొన్నారు.మీ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి రాజేందర్ రావణుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ చాకలి బాబు సీనియర్ నాయకుడు చెరకు ఎల్లం బీసీ సెల్ అధ్యక్షుడు మధు ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆంజనేయులు సోషల్ మీడియా కన్వీనర్ రమేష్. కిషన్,రాజయ్య అంజయ్య, దుర్గయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాగిడిని గెలిపించాలని ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం



**మౌలాలి, మే 3 (నిఘా న్యూస్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా మీర్ పేట్ హెచ్ బీ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వరనగర్ కాలనీలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. మన అభ్యర్థిని గెలిపించుకుంటే రానున్న రోజుల్లో మన ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, భూపతి అశోక్, సాయి కుమార్ వసంతరావు, బోదాసు రవి, శివాజీ, నవీన్ గౌడ్, పూస రమేష్, కత్తుల రాజ్ కుమార్, మోహన్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, కొయ్యడ జయపాల్, నరహరి, మౌల, అజయ్, కుమార్, చక్రవర్తి, నిసార్ అహ్మద్ గోరి, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, మహిళా నాయకులు భూలక్ష్మీ, అలివేలు, భారతి, రత్నమాల, లక్ష్మీ, లావణ్య, శారద, శ్రీవాణి కొమురమ్మ, వివిధ పార్టీల నాయకులు, కార్మిక నాయకులు, పారిశుధ్య మరియు ఇతర సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తాం



### తూప్రాన్ మండలంలో ముదిరాజుల సమావేశం తీర్మానం

**తూప్రాన్, మే 3 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు అధ్యక్షులు సభ్యులు వెంకటాయపల్లి గ్రామ పరిధిలోని దేవతా ఫంక్షన్ హాల్లో ముదిరాజ్ సంఘ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడ్వకేట్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తూప్రాన్ మండలంలోని అన్ని గ్రామాల సంఘ నాయకులు ఐక్యతతో ఉండవలసిన సమయం ఆసన్నమైనదని కొట్టాల యాదగిరి పేర్కొంటూ ఒకే తాటిపైకి ముదిరాజులు రావాలని ఈ పార్లమెంటు ఎన్నికల్లో కేసీఆర్ బలపరిచిన మెదక్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించు కోవాలని వారు ముక్తకంఠంతో తెలిపారు. ముదిరాజ్ సంఘాల రిజర్వేషన్ల కోసం ఢిల్లీ పార్లమెంటులో మెదక్ గళాన్ని విప్పే విధంగా కేసిఆర్ బలపరిచిన నాయకుని గెలిపించాలని వారు తెలుపుతూ కెసిఆర్ ప్రభుత్వంలో ముదిరాజ్ లు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినరని గత ప్రభుత్వానికి నేటి ప్రభుత్వానికి చాలా వ్యత్యాసం ఉందని కెసిఆర్ ప్రభుత్వంలో సబండ వర్గాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాయని కానీ ఈ ప్రభుత్వంలో రైతుబంధు లేక ఆసరా పింఛన్లు పెంచలేక, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబ్బారకులు లేక కరెంటు కోతలు ఏర్పడి పంటలు ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. మెదక్ గడ్డ నుండి బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని లక్ష మెజారిటీతో గెలిపించి ఢిల్లీలో కేసీఆర్ తరఫున గళాన్నీ విప్పే నాయకుని గెలిపించు కుంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మాజీ ఎంపీపీ గుమ్మడి శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచులు కంకణాల పాండు, కత్తుల సత్యనారాయణ, మన్నె కృష్ణ, జిన్న రాజు, నర్ర విట్టల్, పిట్ల చంద్రం, పిట్ల సింహం, పిట్ల సత్యనారాయణ, తిగుల రాజు, చింతల రాజు, నాగరాజు, యేసు, వివిధ ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## మల్కాజ్ గిరి అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

### బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్



**రామంతపూర్, మే 3 (నిఘా న్యూస్):** పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఉప్పల్ సెగ్మెంట్ ప్రాంతంలోని రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షో విజయవంత మైంది. గురువారం రాత్రి నిర్వహించిన రోడ్డు షో లో ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ మొన్నటి ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చిందని, ఆరు గ్యారెంటీలు 66 హామీలు 420 సమస్యలు అన్ని ఉత్తుత్తవేనని ధ్వజమెత్తారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీ అమలు కాలేదని గజమెత్తారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయండి. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారు మీకు ఇచ్చిన హామీలు అమలు చేస్తా అంటున్నాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అది సాధ్యమవుతుందా అని ఈటల ప్రశ్నించారు.మీరే ఆలోచించండని ప్రజలకు సూచించారు.ఐటీ కారిడార్, ఇండస్ట్రియల్ కారిడార్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, అంతమవుతున్న చెరువులు, సిమెంట్ రోడ్డు, పేదలకు సొంతింటి కల ఇవన్నీ నెరవేర్చే శక్తి అధికారం బిజెపికి మాత్రమే ఉందని తెలిపారు. దేశ ప్రజలంతా మోడీ ప్రధానమంత్రి కావాలి, 400 సీట్లు గెలిపించాలన్న సంకల్పంతో ఉన్నారని స్పష్టం చేశారు. అక్కడ మోడీ ఉంటే ఇక్కడ గెలిపిస్తే ఎవరి మధ్యవర్తిత్వం లేకుండా మల్కాజ్గిరి పార్లమెంటు సెగ్మెంట్లోని సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. నాకు తెలిసింది రెండే విద్యలు. ఒకటి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం, ప్రజల్ని మోసగించిన వాళ్లపైన పోరాటం చేసే విద్య 14 ఏళ్లుగా నేర్చుకున్న కాని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వస్తుందని ప్రజల సమస్యలు తీర్చి దాంట్లో నేనే ముందుంటా కాబట్టి రామంతపూర్ లో ప్రజలందరూ ఈసారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించి మరొకసారి ధర్మాన్ని, సంప్రదాయాన్ని, స్వేచ్ఛని, అభివృద్ధిని కాపాడుకోవాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ రోడ్ షోలో మాజీ ఎమ్మెల్యే లు బేతి సుబాష్ రెడ్డి, ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన, పార్టీ డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెనుబల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి రోడ్డు షో



**పెనుబల్లి, మే 3 (నిఘా న్యూస్):** ప్రజాసేవ కోసం లోక్ సభకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. శుక్రవారం పెనుబల్లి మండల కేంద్రంలోని వీ ఎం బంజర రింగ్ సెంటర్ లో అభ్యర్థి రఘురాం రెడ్డి తో కలిసి రోడ్ షో నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు విశేషంగా తరలివచ్చి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాఘమయి మాట్లాడుతూ.. బీ ఆర్ ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని విమర్శించారు. మాటలతో వాళ్లు ఇంతకాలం మోసం చేశారని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం పోటీ చేసిన తనను ఇక్కడి ప్రజలు ఆదరించి, అక్కున చేర్చుకున్నారని, అలాగే రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జాతీయస్థాయిలో మన గళం వినిపించేలా అన్న నిలబడతారని అభయమిచ్చారు. మత తత్వ బీజేపీని, ప్రజలను మరచిన బీర్ఆర్ఎస్ ను నమ్మొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మద్దినేని స్వర్ణకుమారి, మట్టా దయానంద్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈటల సమక్షంలో బిజెపిలో చేరిన నేతలు

### మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్



**చిలుకానగర్, మే 3 (నిఘా న్యూస్):** చిలుకానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉద్యమ కారులు, బిఆర్ఎస్ నేతలు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ని గెలిపించడం కోసం శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, బేతి సుభాష్ రెడ్డి అధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. బిజెపి పార్టీలో చేరిన వారిలో పొన్నెబోయిన సుధాకర్ ముదిరాజ్, ఎక్కల్ దేవి నర్సింలు ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, ఆనంద్ కుమార్, సుధాకర్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ సీనియర్ నాయకులు గోనే అంజయ్య, దేవసాని బాలచందర్, తెలంగాణ సంపత్, పారుపాటి రాంరెడ్డి, వీరారెడ్డి, కావాలి నర్సింహ్మా, దత్తసాయి, సుమన్ నాయక్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటల గెలుపు కోరుతూ కక్కిరేణి ప్రచారం



**హబ్సిగూడ, మే 3 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ఉద్యమ నాయకుడు, మాజీ మంత్రి, భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని హబ్సిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ ఆధ్వర్యంలో డివిజన్ లోని మహేశ్వరి నగర్, గాంధీ గిరిజన బస్తీలో ప్రచారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కక్కిరేణి హరీష్ మాట్లాడుతూ దేశ ప్రజలు మరోసారి మోడీని ప్రధానమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు ఇక్కడ ఈటల రాజేందర్ ను అక్కడ మోదిని గెలిపించేందుకు ప్రజలు కంకణం కట్టుకున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన డివిజన్ లోని సీనియర్ నాయకులు కార్యకర్తలు బూత్ ల అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇచ్ఛాపురంలో వైసిపి ప్రచారం

## శ్రీకాకుళం ఎంపి అభ్యర్థి పేరాడ తిలక్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ



**ఇచ్ఛాపురం, మే 3 (నిఘా న్యూస్):** ఇచ్ఛాపురం నియోజక వర్గం కవిటి మండలం జగతి పంచాయతీ పరిధిలో గల పలు గ్రామాల్లో ఇంటి ఇంటికి వైస్సార్సీపీ ఎన్నికలు ప్రచారంలో శ్రీకాకుళం ఎంపి అభ్యర్థి పేరాడ తిలక్ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ సాయిరాజ్ లు పాల్గొన్నారు. శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీలన్నీ 99 శాతం పైగా అమలుచేసి పేదవారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేసారని వారు తెలిపారు.ఆ పథకాలన్నీ ఇలానే కొనసాగాలంటే మళ్ళీ జగనన్నను మనం ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. మీకిచ్చిన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి శ్రీకాకుళం ఎంపిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ ని ఇచ్ఛాపురం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న పిరియా విజయని గెలిపించాలని కోరారు. అందులో భాగంగా ప్రతి గడపకు వెళ్ళి సంక్షేమ ప్రభుత్వానికి మళ్ళీ ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.తదుపరి టీడీపీకి చెందిన పలువురు కార్యకర్తలు శ్రీకాకుళం పార్లమెంట్ అభ్యర్థి పేరాడ తిలక్,ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ సాయిరాజ్ సమక్షంలో వైస్సార్సీపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు,జేసిఎస్. కన్వీనర్లలు, పి.ఏ.సి.ఎస్. అధ్యక్షులు, ఏఎంసి. చైర్మన్లు కార్పొరేషన్ డైరెక్టర్లు,బూత్ కన్వీనర్లు,వివిధ హోదాలో గల వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేసీఆర్ నాయకత్వంలో.. పదేండ్లలో వందేళ్ల అభివృద్ధి

## బిఆర్ఎస్ సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ తాతా మధు, పువ్వాడ ఎంపీ వద్దిరాజు




**ఖమ్మం, మే 3 (నిఘా న్యూస్):** ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రజల ఆశీర్వాదంతో, కార్యకర్తలు, నాయకుల కృషితో నేను సాధించబోయే విజయం చరిత్రలో నిలిచిపోవాలని బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు.శుక్రవారం ఖమ్మంలోని బీఆర్ఎస్ భవన్‌లో కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్‌ల స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపులో కార్యకర్తలదే ప్రధాన పాత్ర అన్నారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి గెలుపు సాధించాలని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ సారథ్యంలో కేవలం పదేండ్లలోనే వందేండ్ల అభివృద్ధిని సాధించుకున్నామని అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేసిన ఉచిత హామీలు, అమలు వీలుకాని వాగ్దానాలతో ప్రజలు నమ్మి నిలువునా మోసపోయారని అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల గెలుపు కాంగ్రెస్‌కు గుణపాఠం కావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఆర్జేసీ కృష్ణ, కార్పొరేటర్ కర్నాటి కృష్ణతో పలువురు కార్పొరేటర్లు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# పకడ్బందీగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

## మల్కాజిగిరి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి గౌతమ్



**కీసర, మే 3 (నిఘా న్యూస్):** పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను పకడ్బందీగా నిర్వహించాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గౌతమ్ ప్రిసైడింగ్,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కీసర మండలంలోని బోగారంలోని హోలీ మేరీ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్,ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను పరిశీలించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని మేడ్చల్ అసెంబ్లీ సెగ్మెంట్ లో పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటరు రిజిస్ట్రేషన్ రిజిస్టర్ లను, ఓటింగ్ సరళని ఆయన పరిశీలించారు. మే 8వ తేదీ వరకు నిర్వహించేపోస్టల్‌బ్యాలెట్‌నుఉద్యోగులందరూ వినియోగించుకొనుటకు ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా, సాఫీగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మార్వో రజిని, హసీనా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రధాని సభకు సమాయత్తం కావాలి: కేఎన్ఆర్



**గాజువాక, మే 3 (నిఘా న్యూస్):** ఈనెల 7న అనకాపల్లిలో ప్రధాని నరేంద్ర మోడీ తెదేపా జనసేన అధినేతలు చంద్రబాబు పవన్ కళ్యాణ్ పాల్గొని ఎన్నికల ప్రచార సభను విజయవంతం చేయాలని కన్వీనర్ కరణం రెడ్డి నరసింహారావు పార్టీ శ్రేణులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ మేరకు పాత గాజువాకలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతలతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూదేశవ్యాప్తంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలుస్తారన్నారు.

# పనిచేసే హక్కును.. ప్రాథమిక హక్కుగా గుర్తించాలి

- బిజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి
- విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై ఏఐవైఎఫ్ నిరంతరం పోరు



**భువనగిరి, మే 3 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్ జెండా ఆవిష్కరించారు. దేశ ప్రజల మధ్య విచ్ఛిన్నకర వైషమ్యాలను సృష్టిస్తూ మరల అధికారంలోకి రావడానికి నీచకుయుక్తులు పన్నుతున్న బీజేపీ ని త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ఓడించాలని విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై ఏఐవైఎఫ్ నిరంతరం పోరు సల్పిస్తుందని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్రోద్యమంలో యువకులను దేశ స్వాతంత్రోద్యమంలో యువకులను సమీకరించి వీరోచితమైన పోరాటం చేసిన ఏకైక యువజన సంఘం ఏఐవైఎఫ్ నేటికీ అనేకమైన ఉద్యమాలు చేస్తూ,విద్య, వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం, పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, సమగ్ర యువజన విధానం కోసం, ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్ ను రూపొందించి, అమలు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని, దేశ వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ఏ ఐ వై ఎఫ్ పోరాటాలు చేస్తుందన్నారు. సామాజిక, న్యాయం, లౌకిక వాదన పరిరక్షణ, శాస్త్రీయ సోషలిజం, తీవ్రవాదానికి వ్యతిరేకంగా శాంతి స్థాపన కోసం, అశ్లీల సాహిత్యం, అశ్లీల సినిమాల నిషేధం కోసం, దేశాన్ని చీల్చడానికి కుట్రలు చేసే వచ్చిన్నకర శక్తులకు వ్యతిరేకంగా, దేశ ఐక్యత, సమైక్యత కోసం ఏఐవైఎఫ్ కృషి చేస్తున్నదన్నారు. అదే విధంగా నేడు దేశ వనరులను యథేచ్ఛగా కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్న మోడీ విధానాలకు వ్యతిరేకంగా దేశ యువత ఉద్యమించాలని, ఈ ఎన్నికలు అవినీతికి, అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలుగా యువత పరిగణించాలని వారు అన్నారు. ప్రజల మధ్య విభేదాలు, మత ఛాందస విధానాలకు వ్యతిరేకిస్తూ యువత ఆలోచనలు మారాలని, రాజకీయాలంటే కార్పొరేట్ శక్తుల ధన ప్రభావం కాదని,ప్రజా సేవకు పాటుపడే నేటి యువత అని చాటి చెప్పే విధంగా యువజనులు ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. సీపీఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ మరణం, దేశంలో వామపక్షాలకు తీరని లోటని, స్వాతంత్ర్యానంతర భారతదేశ చరిత్రలో ఫైర్ బ్రాండ్ విద్యార్థి నాయకుల్లో కామ్రేడ్ అతుల్ ఒకరని, ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘంలో జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారని గుర్తు చేశారు. స్వామినాథన్ కమిషన్ సభ్యుడు కామ్రేడ్ అతుల్ కుమార్ అంజన్ ఏకైక రైతు నాయకుడని, స్వామినాథన్ కమిషన్ నివేదికను రూపొందించడంలో ఆయన పాత్ర ఆధునిక భారతీయ వ్యవసాయ చరిత్రలో ఒక సువర్ణాధ్యాయమన్నారు. ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కూడా పనిచేశారని.కార్యక్రమంలో మారోజు నరసిమాచారి, లింగస్వామి, ఎంగోజు ప్రశాంత్, అంజయ్య,మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఎంపీ ఎమ్మెల్యేలను గెలిపించండి

## వైసిపి ఎంపి అభ్యర్థి తిలక్ సతీమణి పేరాడ భార్గవి



**నందిగాం, మే 3 (నిఘా న్యూస్):** మళ్ళీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించి సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు అందించాలంటే వైఎస్ఆర్సీపీ పార్టీ ఎం.పి.,ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎం.పి.అభ్యర్థి తిలక్ సతీమణి పేరాడ భార్గవి ప్రజలను కోరారు. శుక్రవారం టెక్కలి నియోజవర్గం నందిగాం మండలంలోని మొండ్రాయివలస, సబ్బంపేట, ఆకులరఘునాథపురం, మద్దిలోడిపేట గ్రామాల్లో శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ సతీమణి పేరాడ భార్గవి ఎన్నికల ప్రచారాన్ని నందిగాం ఎంపిపి నడుపూరు శ్రీరామమూర్తితో కలిసి నిర్వహించారు.ప్రచారంలో భాగంగా శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ ని, ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయా గ్రామాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చి మీ వద్దకు ఓటు వేయమని అడుగుతున్నామని, కరోనా వంటి కష్ట కాలంలో జగనన్న ముఖ్యమంత్రి అర్హులందరికీ అందించిన అమ్మఒడి,రైతు భరోసా,చేయూత,ఆసరా,విద్యా దీవెన, వసతి దీవెన వంటి సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు ఆధుకున్నాయని ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పల్ల అప్పారావు, ఎంపీటీసీ నడుపూరు పాపారావు ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో పీఏసీస్ చైర్మన్ కురమాన బాలకృష్ణరావు,వైస్ ఎంపిపి రేగల కూర్మారావు, మండల పార్టీ అధ్యక్షులు తమిరె పల్గుణారావు, జేసిఎస్ కన్వీనర్ జద్యాడ జయరాం,ఎంపీటీసీలు సర్లాన బైరాగి, సైలాడ లావన్న సర్పంచులు పోలాకి మోహన రావు కణితి నారాయణమూర్తి, మడపాల సంజీవరావు, పొందల లచ్చయ్య, తమరి దేవేంద్ర రావు,బోలుబద్ర సోమేశ్వరరావు, నాయకులు అక్కురాడ లోకనాథం, పెయ్యిల కృష్ణారావు టి.రామారావు అట్టాడ సీతారాం, పలువురు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఎం అభ్యర్థి ఇంటింటా ప్రచారం



**వలిగొండ, మే 3 (నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామంలో భువనగిరి సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపుకై గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సిపిఎం అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలని కోరారు. అనంతరం గ్రామ రచ్చబండ వద్ద సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఎనుగుల నరసింహ అధ్యక్షతన ఎన్నికల ప్రచార సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ అను నిత్యం ప్రజల మధ్య ఉంటూ, ప్రజల కోసం పోరాడే నాయకుడు జహంగీర్ అని అన్నారు. సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ మాట్లాడుతూ ఈ ప్రాంత వాసిని , కమ్యూనిస్టులు ఏదైతే హామీ ఇస్తారో అది అమలు చేస్తారు. కొంతమంది కాంగ్రెస్ ,బిజెపి రాజకీయ నాయకులు అమలు గాని హామీలను ఇచ్చి ప్రజలను మోసిగించారని అన్నారు. కూలి రేట్లు పెంచింది ,కరువు పని తెచ్చింది కమ్యూనిస్టులు అని అన్నారు. ప్రజల్లో ఉంటున్నాము గెలిస్తే ప్రజల్లో ఉంటూ మరికొన్ని పనులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అవనగంటి వెంకటేశం, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సురేందర్, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి గ్రామ సిపిఎం కార్యకర్తలు గాజుల మల్లయ్య, గాజుల వెంకటేశం సలిగంజి నరసింహ మంద సంజీవ, సలిగంజి రాజయ్య ఏటేల్లి నరసింహ, గాజుల లక్ష్మమ్మ సలిగంజి పద్మ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ ఉద్యమానికి.. అంజన్ మృతి తీరని లోటు

## దేశం పోరాట యోధున్ని కోల్పోయింది



**ఖమ్మం, మే 3 (నిఘా న్యూస్):** అతుల్ కుమార్ అంజన్ మృతి భారతదేశ రైతాంగ ఉద్యమానికి తీరని లోటని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు తెలిపారు. మూడు దశాబ్దాలుగా భారతదేశ రైతాంగ ఉద్యమానికి నేతృత్వం వహించిన అంజన్ అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు.లక్నోలో మరణించిన అఖిల భారత కిసాన్ సభ (ఏఐకెఎస్) అధ్యక్షులు అతుల్ కుమార్ అంజన్ సంతాప సభ శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. అతుల్ కుమార్ అంజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర రైతాంగ పోరాటంలో అతుల్ కుమార్ అంజన్ కీలక భూమిక పోషించారని ఆయన తెలిపారు. ఆయన మరణం వామపక్ష, రైతాంగ ఉద్యమానికే కాకుండా ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులకు నష్టమని హేమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా కొండపర్తి గోవిందరావు, రైతు సంఘం నాయకులు అడపా రామకోటయ్య, జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ. మేకల శ్రీనివాసరావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు తాటి నిర్మల, నానబాల రామకృష్ణ, యానాలి సాంబశివరెడ్డి, పావులూరి మల్లికార్జున్, బోడా వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది

## కౌన్సిలర్ చప్పిడి రాజు ముదిరాజ్



**పహాడీషరీఫ్, మే 3 (నిఘా న్యూస్):** మాజీ సీఎం కేసీఆర్ తోనే రాష్ట్ర సుభిక్షంగా ఉంటుందని కౌన్సిలర్ చప్పిడి రాజు ముదిరాజ్ అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీలో చేవెళ్లే పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఇంటింటి ప్రచారం ప్రచారం నిర్వహించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి గెలవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. బీఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ అభ్యర్థి కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్స్ రవి నాయక్, సప్పిడి లావణ్య రాజ్ ముదిరాజ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ చంద్రశేఖర్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, మహేశ్వరం మండల మాజీ ఎంపీపీ స్నేహ సురేష్ , తుక్కుగూడ మాజీ సర్పంచ్ కొమిరెడ్డి నరసింహారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉప్పునుంతల శ్రీనివాస్, మాజీ డైరెక్టర్ యాదగిరి నాయకులు చింతల పాశం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఉమ్మడి వరంగల్ నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నతో కలిసి శుక్రవారం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకున్న బండ్లగూడ జాగీర్ మాజీ సర్పంచ్ గంగాని హరికృష్ణ.అనంతరం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

*-యాదగిరిగుట్ట, మే 3 (నిఘా న్యూస్):*

# రేషన్ బియ్యం స్వాధీనం




**నారాయణపేట, మే 3 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలో సుభాష్ రోడ్ లోనీ నర్సింలు, అనంతయ్యకు చెందిన ఇంట్లో అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వ ఉంచినందున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 4.08 క్వింటాళ్ల పిడిఎఫ్ రైస్ పట్టుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వ ఉంచిన నర్సింహులు అనంతయ్యపై డిటీ పంచనామానంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# పాత రామంతాపూర్ లో బిఆర్ఎస్ ప్రచారం



**రామంతపూర్, మే 3 (నిఘా న్యూస్):** రామంతాపూర్ డివిజన్ లోని పాత రామంతాపూర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాలమేరకు రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం డివిజన్ అధ్యక్షులు ఎండీ. ముస్తాక్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నీటి మీద రాతలని, బీజేపీ పార్టీ చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. మల్కాజ్గిరి ప్రజల బాధలు కష్టాలు తీరాలంటే కార్ గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మా రెడ్డి ని గెల్పించాలని కోరారు. ఈ సందర్భంగా రామంతపూర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎండి ముస్తాక్ మాట్లాడుతూ స్థానికుడైన రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకుంటే ఉప్పల్ నియోజకవర్గ మరింత పురోభివృద్ధిని సాధించగలరని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డిని గెలిపించిన విధంగానే అత్యధిక మెజార్టీతో రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. వెంకటేష్, రవి, ఎండి. సిద్ధిక్, ఎండి. రబ్బానీ, చింటూ, బబ్లు ఎండి. హనీఫ్ మహేష్, సాయి శివ, సురేష్, ఆది కిషోర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలో చేరికలు



**విశాఖపట్నం, మే 3 (నిఘా న్యూస్):** విశాఖపట్నం నియోజకవర్గం పరిధి 57వ వార్డు పైడయ్య కళ్యాణ మండపంలో కార్పొరేటర్ ముర్రు వాణి ఆధ్వర్యంలో పార్టీ క్యాడర్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి అదారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. వార్డుకు చెందిన తెలుగుదేశం జనసేన నేతలు పలువురు వైసీపీలోకి చేరారు. వీరందరికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బాగ్ అంబర్ పేట్ డివిజన్ కురుమ బస్తీలో కార్నర్ మీటింగ్ ను నిర్వహించారు. కార్నర్ మీటింగ్ లో మాజీ మంత్రి కృష్ణ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని రిపోర్ట్ టు పీపుల్ పుస్తకాలను ప్రజలకు అందజేశారు.

*-బాగ్ అంబర్ పేట్, మే 3 (నిఘా న్యూస్):*

## గోల్నాకలో కాంగ్రెస్ ప్రచారం



**గోల్నాక, మే 3 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ కు మద్దతుగా గోల్నాక డివిజన్ లో కాంగ్రెస్ కార్యకర్తలుఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. డివిజన్ పార్టీ సీనియర్ నాయకుడు రామ్మోహన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు బస్తీలలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ లు పులి జగన్, దిడ్డి రాంబాబు, నారాయణస్వామి, నాయకులు గరిగంటి రమేష్, కట్టెల సుభాష్, విజిత రెడ్డి, దిలీప్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లమ్మ భౌతికాయానికి బిఆర్ఎస్ నివాళులు



**అడ్డగూడూరు, మే 3 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండలంలోని మానాయికుంట గ్రామానికి చెందిన గజ్జి మల్లమ్మ అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ దర్శనాల అంజయ్య పరామర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పూలపల్లి జనార్దన్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కడారి సైదులు, బోడ వెంకటయ్య,మెడబోయిన యాదగిరి కడారి లింగమల్లు కడారి రామచంద్రు దేశబోయిన నాగయ్య, మార్త రమేష్, మెడబోయిన వెంకన్న, గజ్జి నాని,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న బిఆర్ఎస్



**అడ్డగూడూరు, మే 3 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో భువనగిరి పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను గెలిపించాలని అడ్డగూడూరు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలను ఓట్లు అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య ,ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్, మాజీ ఎంపిటిసి పులపల్లి జనార్దన్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కడారి సైదులు,ఎల్లంల వీరస్వామి, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన కంచనపల్లి గ్రామస్తులు

### కండువా కప్పి ఆహ్వానించిన అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్



**అడ్డగూడూరు, మే 3 (నిఘా న్యూస్):** అడ్డగూడూర్ మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు తుంగతుర్తి అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర రావు, మండల పార్టీ అధ్యక్షులు ననుబోతు సైదులు ,గుండా రమేష్ ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ సమక్షంలో బిజెపి పార్టీలో జాయిన్ కావడం జరిగింది. పార్టీలో చేరిన వారు యాదగిరిగౌడ్, నిమ్మల,బొబ్బలి మల్లయ్య యాదవ్,బిసు నాగరాజు గౌడ్ ,భాషబోయిన నర్సయ్య, బండపల్లి రాములు, చిపిరి యాదయ్య,పలాసం వెంకటయ్య,పోతుగంటి లింగయ్య, హన్మకొండ సత్యనారాయణ , ఇతర నాయకులు,కార్యకర్తలు బీబీనగర్ లో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం లో దేశం అభివృద్ధి చెందుతుంది. బిజెపి పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని అన్నారు.అందరం కష్టపడి భువనగిరి గడ్డమీద కాషాయ జండా ఎగరవేసి భువనగిరిని అభివృద్ధి చేసుకుందామని కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడారు.

# కాంగ్రెస్ కు ఓటేద్దాం సునీతను గెలిపిద్దాం

## చెంగిచెర్లలో విస్తృత ప్రచారం



**బోడుప్పల్, మే 3 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల గ్రామ పరిధిలోని ఒకటవ, మూడవ డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి గెలుపు కోసం కాంగ్రెస్ కు ఓటెయ్యండి, పట్నం సునీత రెడ్డిని గెలిపియండి అంటూ ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని పథకాలు సాధ్యం అని గృహ జ్యోతి, చేయూత, రూ.500 లకే గ్యాస్. ఆసరా పెన్షన్, రైతు రుణమాఫీ, గృహలక్ష్మి వంటి పతకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నదని ప్రచారంలో భాగంగా ఓటర్లకు వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, ఒకటవ డివిజన్ ఇంచార్జ్ కుర్రి శివశంకర్, స్థానిక కార్పొరేటర్లు బింగిజంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ఎస్సీ సెల్ గబ్బిలాల పేటలో కాంగ్రెస్ ప్రచారం జవహర్ నగర్ మే 3 (నిఘా న్యూస్) జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధి గబ్బిలాల పేటలో ఇంటింటా కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమం మేయర్ శాంతి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ఆరు గ్యారంటీలు ప్రకటించారు. అందులో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల అమలు చేస్తామని అన్నారని గుర్తు చేశారు. తెలంగాణకు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీల విషయంలో మహిళలకు ఆర్థిక సాయం బస్సులో ఉచిత ప్రయాణం కల్పించిందన్నారు. గత తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు మించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్న వారి కుటుంబాలకు ఇంటి స్థలం ఇవ్వాలని ప్రకటించిందని అన్నారు. తెలంగాణ ప్రజలకు మేలు చేసేలా కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తుందని,కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత రెడ్డిని భారి మెజార్టీతో గెలిపించాలని జవహర్ నగర్ ప్రజలను మేయర్ శాంతి గౌడ్ కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో తురుగొండ కొమురయ్య, పద్దెనిమిదోవ డివిజన్ అధ్యక్షులు వారికుప్పల మల్లేష్,మేడ బాబు,మంద శ్రీను,వరికుప్పల నగేష్,మేడ స్వామి, మహిళ అధ్యక్షురాలు శ్రీదేవి,గౌతమి,ఉమా,నవణిత మమత, కవిత దేవి,మానసా కావ్య గబ్బిలాల పేట బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు. అధ్యక్షులు కుర్రి మహేష్, మల్కాజ్గిరి పార్లమెంటరీ సోషల్ మీడియా కన్వీనర్ అజ్మీర్ గణేష్ నాయక్, మూడవ డివిజన్ ఇంచార్జ్ మేకల యాదగిరి, ఒకటవ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శరత్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు రాసాల కుమార్ ఒంటెద్దు శ్రీనివాస్ యాదవ్, దిలీప్ రెడ్డి బండారు మల్లేష్ యాదవ్ శ్రీనివాస్ రెడ్డి, లక్కాకుల రాములు, ఉమేష్, షారుక్, శివ చారి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యువతను విస్మరిస్తున్న పాలకులు

### బ్యాంకులకు అప్పులు ఎగ్గొడుతున్న మోడీ అనుచరులు

### ఘనంగా ఎఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



**ఖమ్మం, మే 3 (నిఘా న్యూస్):** వనరులు ఉన్నా సద్వినియోగం చేసుకోవడంలో పాలకులు వైఫల్యం చెందారని అందుకే ఉపాధి, ఉద్యోగ హక్కులకై పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. దేశ జనాభాలో సగ భాగం ఉన్న యువత పట్ల పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దీనితో దేశ భవిష్యత్తు ప్రమాదకరంగా మారుతుందని ఆయన తెలిపారు. అఖిత భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 668వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏఐవైఎఫ్ పతాకాన్ని జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ ఆవిష్కరించారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అన్నం ఫౌండేషన్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ యువశక్తిని సద్వినియోగం చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని యేటా రెండు కోట్ల ఉద్యోగాలంటూ అధికారంలోకి వచ్చి ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నారన్నారు. ఎక్కడ ఉపాధి వనరులను పెంపొందించలేదని కార్పొరేట్ల సేవలోనే మోడీ ప్రభుత్వం తరిస్తుందని ప్రసాద్ ఆరోపించారు. తాను మాత్రం నిజాయితీ పరుడినని చెప్పుకుంటూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఈ దేశంలో బ్యాంకు ఎగవేత దారులంతా మోడీ అనుయాయులు, అనుచరులేనని ప్రసాద్ ఆరోపించారు. ఏఐవైఎఫ్ ఈ దేశంలో అనేక సమరశీల పోరాటాలకు నాయకత్వం వహించిందని భవిష్యత్తులో సైతం యువత పక్షాన బహుముఖ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యురాలు పోటు కళావతి, ఏఐవైఎఫ్ నాయకులు మామిళ్ల శ్రీనాథ్ రెడ్డి, గనపారపు ఉపేందర్, ఉసికల రవి, బోడా వీరన్న, ఉపేందర్, వీరబాబు, కౌషిక్, అజయ్, రాము, రాజేష్, వీరేందర్, కోటేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణతో కలిసి.. మోత్కుపల్లి పని చేసుకుంటే మంచిది

- కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడుస్తున్న మోత్కుపల్లి
- టి-పిసిసి ఓబిసిసెల్ స్టేట్ కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్



**హైదరాబాద్, మే 3 (నిఘా న్యూస్):** బిజెపికి మద్దతు ఇస్తున్న ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగతో కలిసి మాదిగలకు ఎంపి టిక్కెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచే చర్యలకు పాల్పడిందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు చేసిన వ్యాఖ్యలను టి-పిసిసి ఓబిసిసెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. సిఎం రేవంత్ రెడ్డిపై మోత్కువల్లి అవాకులు చవాకులు పేలుతున్నారని తక్షణమే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీనియర్ నాయకుడిగా మోత్కుపల్లిని గౌరవిస్తామని, కానీ ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన మోత్కుపల్లి పార్టీ సిద్ధాంతాలు తెలుసుకోకుండా ఇష్టాను సారంగా పార్టీపై అక్కసు వెళ్ళగక్కడం సరికాదన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యకు వరంగల్ లోకసభ స్థానం కేటాయించడం ఏవిధంగా అన్యాయం అవుతుందో చెప్పాలన్నారు. మాదిగ జాతిలోని ఉపకులానికి చట్ట సభల్లో అడుగుపెట్టె అర్హత లేదా అని ప్రశ్నించారు. 30 ఏళ్ళుగా మాదిగ జాతి, ఉపకులాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని ప్రకటించిన కృష్ణమాదిగ ఉప కులాల గొంతు నొక్కె పనికి పూనుకోవడం దారుణమన్నారు. ఇప్పటికైన మోత్కుపల్లి కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం పాటుపడాలని సూచించారు. మాదిగలు, బిసిలు, కృష్ణ మాదిగతో కలిసి దీక్ష, ధర్నాలు చేవడతామని ప్రకటించిన మోత్కుపల్లి విరమించుకోవాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి కృష్ణ మాదిగతో కలిసి పనిచేసుకోవాలని, అంతేకాని కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగిస్తే సహించేది లేదని విక్రమ్ యాదవ్ హెచ్చరించారు.

# మాట తప్పని వైసిపి ప్రభుత్వం



### ఎన్నికల హామీల్లో 99 శాతం అమలు

### యువ నేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు

**శ్రీకాకుళం, మే 3 (నిఘా న్యూస్):** మాట తప్పని, మడమ తిప్పని ప్రభుత్వం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని యువ నేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు తెలిపారు.శుక్రవారం శ్రీకాకుళం రూరల్ మండలం కనుగులవాని పేట గ్రామంలో, మరియు కుందువానీపేట గ్రామంలో ఉపాధి హామీ వేతనధారులతో ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ ఒక్కసారి మీరందరూ గమనించండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం 99 శాతం సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రతి పేదవాడు కళ్ళల్లో ఆనందాన్ని నింపామని అన్నారు. ప్రతి ఇంట్లో అవ్వతాతల పెన్షన్, బిడ్డలను కలిగిన తల్లులకు అమ్మఒడి పథకం,చిన్నారులకు విద్యను విద్యావ్యవస్థను మెరుగుపరిచి కార్పొరేట్ స్కూల్ కి ధీటుగా ప్రతి గ్రామంలో నాడు నేడు స్కూల్లు ఏర్పాటు చేశామని వివరించారు.రైతు భరోసా కేంద్రాలు అయితే ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసి రైతులకు విత్తనాల సబ్సిడీ, ధాన్యం కొనుగోలు వంటి అనేక పనులు ఆర్బికే కేంద్రాల్లో అమలు చేసామని చెప్పారు. మీ అందరికీ ఒకటైతే చెప్తున్నాను మన ఊర్లో విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ ని ఏర్పాటు చేయించామని అన్నారు. ఒక అప్పుడు చిన్నపాటి అనారోగ్యాలు కూడా ప్రైవేట్ హాస్పిటల్ కి తిరిగేవారు కానీ ఆ స్థితి మార్చి మీ ఊర్లో మీ ఇంటికి దగ్గరలో ఒక విలేజ్ హెల్త్ క్లినిక్ ని ఏర్పాటు చేసి వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ఇది అభివృద్ధి కాదా అని నేను మీకు అడుగుతున్నాను. ఒక్కసారి మీరందరూ ఆలోచించండి హామీలు ఇచ్చి నెరవేర్చినటువంటి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మీ అండగా ఉంటారా, దొంగ హామీలు ఇచ్చి మళ్లీ మిమ్మల్ని మోసపూరితమైనటువంటి మాటలు చెప్పి మిమ్మల్ని మోసం చేసినటువంటి దొంగ ప్రభుత్వాలని నమ్ముతారా అని ఆలోచించుకొని హితవు పలికారు.రాబోతున్న ఎన్నికల్లో ధర్మాన ప్రసాద్ రావుని శాసనసభ సభ్యులుగా పోటీ చేయనున్నారు. కనుక మీరంతా నాన్నని ఆశీర్వదించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే పార్లమెంట్ అభ్యర్థిగా పేరాడ తిలక్ ని కూడా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మీ అందరికీ మనవి చేస్తున్నాను. ఎన్నికల సమయంలో కొంతమంది మీ మధ్యకు వచ్చి దొంగ మాటలు మాయ మాటలు చెబుతున్నారు.నిజాన్ని గ్రహించండి అభివృద్ధికి తోడుగా ఉండండని కోరారు.

## ఉపాధి పనులపై అధికారుల సమీక్ష



**నారాయణపేట, మే 3 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీపై సమీక్ష సమావేశం చేశారు. డి ఆర్ డి ఓ రాజేశ్వరి మాట్లాడుతూ గ్రామాలలో కూలీల సంఖ్య పెంచాలి రోజు కూలి 300 రూపాయలు వచ్చేటట్లు చూడాలి ప్రతి శుక్రవారం ఫీల్డ్ అసిస్టెంట్ మేటి పంచాయతీ కార్యదర్శి సమావేశం నిర్ణయించాలి పంచాయతీ కార్యదర్శి ఉపాధి హామీ పనులు జరిగే చోట పంచాయతీ కార్యదర్శి ఉదయం ఏడు గంటలు నుంచి 8 గంటల పనులు జరిగే చోట తప్పకుండా పంచాయతీ కార్యదర్శులు ఉండాలి. ఈ సమావేశంలో ఎంపీడీవో ధనుంజయ గౌడ్ డి ఆర్ డి ఓ రాజేశ్వరి, సి ఓ జ్యోతి ఏపీవో రవి ప్రసాద్ టెక్నికల్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కోఆర్డినేటర్ గా కృష్ణానంద స్వామి



**ఉప్పల్, మే 3 (నిఘా న్యూస్):** తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు తెలంగాణ రాష్ట్రం నుండి ఎస్.కృష్ణానంద స్వామి ను జాతీయ కోఆర్డినేటర్ గా నియమిస్తూ సంస్థ చైర్మన్ మాధవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ కోఆర్డినేటర్ గా నియమితులైన ఎస్.కృష్ణానంద స్వామి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జాతీయస్థాయి కోఆర్డినేటర్ గా నియమించినందుకు చైర్మన్ మాధవకు, నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి దేవరకొండ సతీష్ కు ధన్యవాదాలు తెలియజేశారు. నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని బాధితులకు అండదండగా ఉంటానని బాధితులకు న్యాయం చేసే విధంగా పోరాటం చేయనున్నట్లు వెల్లడించారు. మా హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కృపానంద స్వామి పదవి స్వీకరించిన సందర్భంగా ట్రస్టు సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జగనన్న పాలనలో ప్రతి ఇంటికి రెండు లక్షల లబ్ది

### వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి భారీ ర్యాలీ



**చంద్రగిరి, మే 3 (నిఘా న్యూస్):** పాకాల మండలం నేంద్రగుంట నుండి పాకాల-చిత్తూరు రోడ్డు కూడలి వరకు భారీ ఎత్తున యువతతో బైక్ ర్యాలీ వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకుల సమక్షంలో శుక్రవారం నిర్వహించి,బాణాసంచ పేల్చి,గజమాలతో సత్కరించి దుశ్శాలవతో సన్మానించారు.ఈ సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పాలనలో సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి దాదాపు రెండు లక్షల రూపాయల వరకు లబ్ధి చేకూరిందని అన్నారు.మీరు చూపించిన ప్రేమ ఎప్పటికీ మరువలేనిది,నాకు ఇష్టమైన మండలం,నా రాజకీయ అరంగ్రేటం పాకాల మండలం నుంచే ప్రారంభించామని పేర్కొన్నారు.పాకాల మండలంలో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధి పనులు చేసామని,మా కుటుంబం కరోనా సమయంలో అన్ని రకాలుగా ప్రజలను ఆదుకుని,నియోజకవర్గంలో వివాహాలు జరుపుకునే అన్ని కుల మతాల పేద కుటుంబాల వారికి పెళ్ళికానుక అందజేసి ఆదుకున్నామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

## రాజేంద్రనగర్ లో కాంగ్రెస్ ప్రచారం



**రాజేంద్రనగర్, మే 3 (నిఘా న్యూస్):** 60 ఏండ్ల కాంగ్రెస్ పార్టీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రతి పెదవానికి కాంగ్రెస్ జెండా అండగా నిలిచిందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్ అన్నారు. చేవెళ్ళ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ రాజేంద్రనగర్ సర్కిల్, పరిధిలోని, ఎన్.పి.పి.టి.ఐ, బన్సిలాల్ నగర్ రాజక బస్తీలల్లో ఇంటికి వెళ్లి ప్రచారం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డిని 3 లక్షల మెజరీతో గెలిపిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రచార కార్యక్రమంలో,మాజీ కౌన్సిలర్ దయానంద్, బుద్వేల్ విలేజ్ ప్రసిడెంట్ కోరని శ్యామ్,కోరని నరేందర్, పెంద్యాల శ్రీధర్,సిహెచ్ అమర్నాథ్,కే.ఎ. సదానంధం,మంద హరికుమార్, తొండుపల్లి అనంత, నర్సింహా,కుమార్, అంశమ్మ,ఝూన్సీ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నల్లకుంట డివిజన్ లో బిజెపి అభ్యర్థి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. డివిజన్ లోని సిరి సంపద అపార్ట్మెంట్స్, ఇస్తరాకుల గల్లీ, మాతృశ్రీ స్కూల్ గల్లీ తదితర ప్రాంతాల్లో కిషన్ రెడ్డి,డివిజన్ కార్పొరేటర్ అమృత పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ శ్యామ్ రాజుతదితరులు పాల్గొన్నారు.

-నల్లకుంట, మే 3 (నిఘా న్యూస్):

## ఎస్ఎఫ్ఐ మండలాధ్యక్షుడి రాజీనామా



**ఉప్పల్, మే 3 (నిఘా న్యూస్):** ఎస్ ఎఫ్ ఐ ఉప్పల్ మండలాధ్యక్షుడు మణికంఠ శుక్రవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తి గత కారణాలతో పదవికి, సీపీఎం ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నానన్నారు. ఇందుకు ఎస్.ఎఫ్.ఐ జిల్లా నాయకులు, పార్టీ జిల్లా నాయకత్వం పూర్తి స్థాయిలో స్వాగతిస్తారని ఆశిస్తూ రాజీనామా చేసినట్లు తెలిపారు.

## కామ్రేడ్ అతుల్ అంజన్ కు ఘన నివాళులు



**అబ్దుల్లాపూర్ మెట్, మే 3 (నిఘా న్యూస్):** సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అంజన్ కుమార్ ఆకస్మిక మరణానికి చింతిస్తున్నామని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. జాతీయ రైతు వికాస సభ అధ్యక్షులుగా, సిపిఐ పార్టీ నాయకులు గా అంజన్ కుమార్ సేవలు ఎనలేనివని నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, మండలపార్టీ కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు దిగోజు వేణుగోపాల్ చారీ, కేతరాజు నర్సింహా, పొన్నాల యాదగిరి, దాసరి ప్రసాద్, కాటి అరుణ, చిలుకూరి పుల్లయ్య, దూపం నిరంజన్, సైదులు ముదిరాజ్, దేవమ్మ , క్రాంతి, పగడాల మహేందర్, వీరేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు అవగాహనా ర్యాలీ




**అబ్దుల్లాపూర్ మెట్, మే 3 (నిఘా న్యూస్):** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తట్టి అన్నారం, ఆర్కే నగర్ బస్తీ దావకాన వద్ద శుక్రవారం ఓటరు అవగాహన కార్యక్రమం(ఎస్ వి ఈఈపి)లో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఎస్. రవీందర్ రెడ్డి అధ్యక్షతన సీనియర్ సిటిజన్స్ తో అవగాహన కార్యక్రమం ర్యాలీ, ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఈ. దశరథ వార్డు ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

## వినోద్ గెలవాలని మెదక్ చర్చిలో ప్రార్థనలు



**గంభీరావుపేట, మే 3 (నిఘా న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ భారీ మెజారిటీతో గెలవాలని మెదక్ సిఎస్ఐ చర్చి లో గంభీరావుపేట మండలానికి చెందిన పలువురు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రశ్నించే గొంతుక వినోద్ కుమార్ అని, కెసిఆర్ వెంట తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి వెనుక ఆయన హస్తం ఉందన్నారు. కరీంనగర్ నీ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో వినోద్ కుమార్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్మాల మాజి సర్పంచ్ ఎడబోయిన రాజు,నేతలు గడ్డి హరీష్ ఎగదండీ రవి, ఎడబోయిన అనిల్, ధ్యానబోయిన రాజు, గొర్రె సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలికను అప్పగించిన పోలీసులు



**జవహర్ నగర్, మే 3 (నిఘా న్యూస్):** బాలిక అదృష్టమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బి జె ఆర్ నగర్ లో,శివాలయం పక్కన గాయత్రి (10) కుటుంబం నివసిస్తుంది. గాయత్రి అనే బాలిక గురువారం ఇంటి వద్ద నుండి కనిపించకుండా పోయింది. ఆమె ఆచూకీ కోసం ఆమె మేనత్త చుట్టు పక్కల బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. వెంటనే స్పందించిన పోలీసులు విచారణ చేపట్టి పది గంటల్లో తప్పిపోయిన బాలికను గుర్తించారు. ఈ మేరకు తప్పిపోయిన బాలికను పోలీసులు ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# ఓటమి వైపు దానం పయనం..?

- ఎన్నికల ప్రచారంలో వెనుకంజ
- పార్టీ పరిశీలకుల ఒంటెద్దు పోకడలు
- పోలింగ్ గడువు దగ్గర పడుతుండడంతో ఆందోళనలో పార్టీ క్యాడర్

**అంబర్ పేట, మే 3 (నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికల సందర్భంగా అంబర్ పేట నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ జోరు తగ్గుతుంది. ఇక్కడి నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ కీలకమైన అంబర్ పేట నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో ప్రచారానికి శ్రీకారం చుట్టలేదు. బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ లు ప్రచారంలో ముందంజలో ఉండగా కాంగ్రెస్ అభ్యర్థి మాత్రం ఈ నియోజకవర్గం వైపు కన్నెత్తి చూడడం లేదని సొంతపార్టీ కార్యకర్తలే చర్చించుకుంటున్నారు. అధికార పార్టీకి ప్రతిష్టాత్మమైన ఈ ఎన్నికల సమయంలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరిని కలుపుకుపోయి కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారాన్ని నిర్వహించాల్సి ఉంది. అయితే దానం పార్లమెంట్ నియోజకవర్గంలోని ఇతర అసెంబ్లీ సెగ్మెంట్లలో ప్రచారాన్ని చేపడుతూ అంబర్ పేటను పూర్తిగా విస్మరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ప్రత్యర్థి పార్టీలైన బిజెపి బీఆర్ఎస్ లు బలంగా ఉన్న ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఛాలెంజింగా ప్రచారాన్ని నిర్వహించాల్సి ఉంది. అయితే దానం నాగేందర్ పార్టీ పరిశీలకులు భూషణం, అప్సర్ యూసుఫ్ జాహీ, వరలక్ష్మి లను నియమించి అంబర్ పేట వైపు కన్నెత్తి చూడడం లేదని పార్టీ కార్యకర్తలే ఆరోపిస్తున్నారు. వారం రోజుల క్రితం అంబర్ పేట డివిజన్ లో నామమాత్రపు ప్రచారాన్ని నిర్వహించిన దానం ఆ తర్వాత కంటికి కనిపించలేదని వారు అంటున్నారు. కీలకమైన అంబర్ పేట నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో ప్రచారాన్ని నిర్వహించకపోతే గెలుపు ఎలా సాధ్యమవుతుందని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారానికి ముగింపు గడువు ఇంకా 8 రోజులు గడువు మిగిలి ఉందని, అయినా ఇప్పటి వరకు దానం నాగేందర్ అంబర్ పేటలో ప్రచారం నిర్వహించలేదని వారు పేర్కొంటున్నారు. తాము ప్రచారం కోసం తీసుకొస్తున్న మహిళలకు సైతం దానం డబ్బులు ఇవ్వడం లేదని వారు ఆరోపిస్తున్నారు. దీంతో డబ్బుల కోసం మహిళలు తమను వేధిస్తున్నారని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంబర్ పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన కేడర్ ఉందని, వారందరినీ కలుపుకు పోయి ప్రచారాన్ని నిర్వహించాల్సిన దానం వెనుకబడి పోయారని వారు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా పార్టీ ఇన్చార్జిగా, పరిశీలకులుగా వచ్చిన నేతలకు సైతం అంబర్ పేట నియోజకవర్గంపై పూర్తిస్థాయిలో అవగాహన లేదని కార్యకర్తలు అంటున్నారు. బాగ్ అంబర్ పేట్, కాచిగూడ డివిజన్లకు సంబంధించి ఇటీవల బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన వారికి పరిశీలకులు ప్రాధాన్యత నిస్తున్నారని సీనియర్ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా పార్టీ జెండా మోస్తున్న తమను కాదని పరిశీలకులు కొత్తగా వచ్చిన వారికి డివిజన్ ఎన్నికల బాధ్యతలు అప్పగిస్తున్నారని, జూనియర్ల కింద తాము పనిచేయాలని సీనియర్లు ప్రశ్నిస్తున్నారు. ఇలాగైతే అంబర్ పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గట్టెక్కడ అనుమానమేనని వారంటున్నారు.

# వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

### ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్



**వలిగొండ, మే 3 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో జిల్లాపరి షత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం సాయంత్రం వేసవి క్రీడాశిక్షణా శిబిరాన్నిపాఠ శాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు సుంకో జు భాస్కర్ ప్రారంభించారు.మండలంలో సుమారు 80 మంది బాల బాలికలు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో తోడ్పడ తాయని భాస్కర్ అన్నారు.ఈ శిక్షణ శిభిరాన్ని ప్రతి విద్యార్థి ఉపయోగించు కోవాలని గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్ అన్నా రు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా ఎఫ్ ఎస్ సి ఏ అధ్యక్షుడు కొండూరు బాల రాజు ఆధ్వర్యంలో శిక్షణ తీసుకునే విద్యా ర్థులకు రోజు మార్నింగ్ ఈవినింగ్ స్నాక్స్ అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్ర మంలో,ఎఫ్ ఎస్ సి ఏ కోశాధికారి కొండూరు భాస్కర్,మార్నింగ్ వాకర్స్ అధ్యక్షులుబచ్చు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పోలేపాక బిక్షపతి జాయింట్ సెక్రెటరి కాసుల వెంకన్న, వ్యాయామ ఉపాధ్యాయ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎక్క లదేవి మల్లేశం యూత్ ఉపాధ్యక్షులుపబ్బు వెంక టరమణ మోడల్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు జి. అయిలయ్య, వెల్వర్తి హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు గండమల్ల స్వామిరాజు క్రీడ శిక్షకులు పోలెపాక సాయికుమార్,రాపోలు మత్స్యగిరి,రజిత విద్యా ర్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ లో ఎమ్మెల్యే ప్రచారం

### ఎమ్మెల్యే వెంట ప్రచారానికి కదం తొక్కిన పట్టణ వాసులు



**పెబ్బేరు, మే 3 (నిఘా న్యూస్):** నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని ఎంపీగా గెలిపించాలని కోరుతూ శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మార్నింగ్ లో చేపట్టిన ఇంటింటి ప్రచారానికి అపూర్వ స్పందన లభిస్తుంది.గురువారం పెబ్బేరు మున్సిపాలిటీలో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో డాక్టర్ మల్లు రవిని ఎంపీ గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఓట్లు అభ్యర్థించడానికి తమ ఇంటికి వచ్చిన ఎమ్మెల్యేకు మహిళలు తిలకం దిద్ది మంగళహారతులతో స్వాగతం పలికారు.హస్తం గుర్తుపైనే తమ అమూల్యమైన ఓటును వేసి కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపిస్తామని వారు ఎమ్మెల్యేకు భరోసా కల్పించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సాయిచరణ్ రెడ్డి,రాంచంద్రారెడ్డి,యుగంధర్ రెడ్డి,రంజిత్ కుమార్,దయాకర్ రెడ్డి, సురేందర్ గౌడ్,బూరమోని రాములు, రమణ,వెంకటేష్ సాగర్,కౌన్సిలర్లు అశ్విని సత్యనారాయణ,ఎల్ల స్వామి, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,సత్యనారాయణ రెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి,దారపోగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ఈవిఎం బ్యాలెట్ యూనిట్లపై కలెక్టర్ సమక్ష

- ఈవిఎం,బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ ప్రక్రియ పూర్తి
- ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్




శామీర్ పేట, మే 3 (నిఘా న్యూస్): పారదర్శకంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రెండవ దశ, ఈవిఎం,బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజక వర్గ సాధారణ పరిశీలకులు డాక్టర్ ప్రియాంక శుక్లా , ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీసీ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ లతో కలసి జిల్లా ఎన్నికల అధికారి ఈవిఎం యంత్రాల రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలోని మేడ్చల్ మల్కాజ్గిరి, కుకట్ పల్లి, కుత్బు ల్లాపూర్, ఉప్పల్, ఎల్ బి నగర్, ఆరు నియోజకవర్గాలలో గల 2996 పోలింగ్ కేంద్రాలకు గాను ఆన్ లైన్ ద్వారా ఈవీఎం యంత్రాలను కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో 591 పోలింగ్ కేంద్రాలకు 738 కంట్రోల్ యూనిట్లు, 1476 బ్యాలెట్ యూనిట్లు, 827 వివి ప్యాట్ లు కేటాయించగా, మల్కాజిగిరి నియోజకవర్గానికి 418 పోలింగ్ కేంద్రాలకు 522 కంట్రోల్ యూనిట్ లు, 1044బ్యాలెట్ యూనిట్లు, 585 వివి ప్యాట్ లను, కుకట్ పల్లి, నియోజకవర్గం పరిధిలో 417 పోలింగ్ కేంద్రాలకు 521 కంట్రోల్ యూనిట్లు, 1042 బ్యాలెట్ యూనిట్లు, 583 వివి ప్యాట్ లు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో 592 పోలింగ్ కేంద్రాలకు 740 కంట్రోల్ యూనిట్లు, 1480 బ్యాలెట్ యూనిట్లు,828 వివి ప్యాట్ లు , ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలకు 508 కంట్రోల్ యూనిట్లు, 1016 బ్యాలెట్ యూనిట్లు, 569 వివి ప్యాట్ లు,ఎల్ బి నగర్ నియోజకవర్గ పరిధిలో 571 పోలింగ్ స్టేషన్లకు 713 కంట్రోల్ యూనిట్లు , 1428 బ్యాలెట్ యూనిట్లు , 799 వివి ప్యాట్ లు, మొత్తం 3742 సియు లు, 7486 బియు లు, 4191 వివి ప్యాట్ లు కేటాయించడం జరిగింది. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండంమై జేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. రెండవ ర్యాండమైజేషన్ కు సంబంధించిన హర్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అభిలాష్,అభినవ్,ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాయిలాపూర్ గ్రామ బిఆర్ఎస్ కమిటీ ఎన్నిక



**మేడ్చల్, మే 3 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండల రాయిలపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీని మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. రాయిలాపూర్ గ్రామ అధ్యక్షునిగా నూతన అధ్యక్షునిగా ఉత్తన్న గారి శ్రీనివాస్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగిందని మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రఘుపతి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎం శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, కోఆప్షన్ నెంబర్ బి రాజిరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ టి మహేందర్, ఎండి సలీం, సూర రవి, ఎం రామచంద్రారెడ్డి, జనార్దన్ రెడ్డి, వంశీ శ్రీనివాస్, టీ మహేందర్, గోవర్ధన్ రెడ్డి, శ్రవణ్ గౌడ్, సాయినాథ్ రెడ్డి, అంతిరెడ్డి, రాంరెడ్డి, విమనీ నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్మాస్ గూడలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**బాలాపూర్, మే 3 (నిఘా న్యూస్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడ 2వ డివిజన్ లో కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ఉధృతంగా ప్రచారం చేస్తున్నామని అన్నారు. ఓటర్లనుండి అనూహ్య స్పందన వస్తుందని, రాష్ట్రంలో కేసీఆర్ సంక్షేమ పాలనను తాము కొల్పోయినట్లుగా విచారిస్తున్నారని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముత్యాల కృష్ణ, బోయపల్లి శేఖర్ రెడ్డి, రామిడి తూఫాన్ రెడ్డి, చప్పిడి కొండల్ రెడ్డి, కొంతం రోహిత్ రెడ్డి, పగడాల మురళీ, బడంగ్ పేట్ కార్పొరేషన్ సోషల్ మీడియా అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, బి.గణేష్, ఏం దర్శన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక పట్టివేత



**పెబ్బేరు, మే 3 (నిఘా న్యూస్):** ప్రభుత్వం అధికారుల నుంచి ఎటువంటి అనుమతులు పొందకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రాంపురం గ్రామ శివారులోని ఊకచెట్టు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఏడు ట్రాక్టర్లు పట్టుకొని స్టేషన్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

## అగ్నిప్రమాద బాధితులకు సామాగ్రి అందజేత




**ఎట్టపాక, మే 3(నిఘా న్యూస్):** ఎట్టపాక మండలం లోని చోడవరం, నల్లకుంట గ్రామాల్లో గత నెల లో అగ్నిప్రమాదం సంభవి%శీ%చి రెండు ఇల్లు కాలిపోయినాయి.చోడవరం గ్రామానికి చెందిన ముదిగొండ వెంకటేశ్వర్లు గత నెల 27 వ తేదీన కాలిపోయింది. కట్టుబట్టలతో కుటుంబం రోడ్డున పడింది. ఇదే తరహాలో నల్లకుంట గ్రామానికి చెందిన వెట్టి ముత్తయ్య ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో అగ్నిప్రమాదం జరిగింది.ఈ ఘటనలో ఇంట్లో ఉన్న కుట్టు మిషన్ తో పాటుగా కింట ధాన్యం,బట్టలు మంచాలు.నిత్యావసర సామాగ్రితో పాటుగా సర్వం కోల్పోయారు.విషయం తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ముందుగా బాధిత కుటుంబాలని సందర్శించి ఇంటి నిర్మాణానికి కావాల్సిన రేకులు.ఇనుప పైపులు అంచనా వేశారు.అనంతరం శుక్రవారం నాడు జమాలా?న్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబాలకు సిమెంట్ రేకులు ఇనుప పైపులు అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు.



చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ లోని 26వ డివిజన్ బూత్ నంబర్ 260,261,262 లలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి గఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి గడ్డం రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

–బాలాపూర్, మే 3 (నిఘా న్యూస్):

## బిజెపి నాయకుల విస్తృత ప్రచారం



**గంభీరావుపేట, మే 3(నిఘా న్యూస్):** గంభీరావుపేట మండలంలోని ముచ్చర్ల లింగన్నపేట గ్రామాలలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గంట అశోక్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించి, మోడీకి మద్దతు తెలపాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులతో పాటు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ ధ్యేయం

### న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు



**గంభీరావుపేట, మే 3 (నిఘా న్యూస్):** రాష్టంలో అన్ని వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ ధ్యేయమని న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. వీరి వెంట సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మండల పార్టీ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్, నేతలు వంగ సురేందర్ రెడ్డి, కొమిరిశెట్టి లక్ష్మణ్, గంధ్యడపు రాజు, మహమ్మద్ అలీ,గడ్డి హరీష్ లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి బిఆర్ఎస్ నాయకులు



**దేవరుప్పుల, మార్చి 3 (నిఘా న్యూస్):** దేవరుప్పుల మండలం, సింగరాజు పల్లి గ్రామంలో పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించిన ఎమ్ఎల్ఎ మామిడాల యశస్విని రెడ్డి ప్రచారం జరిగిన అనంతరం బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ అంగడి యాదగిరి, సిసిఎస్ మాజీ డైరెక్టర్ మడిపల్లి యాదగిరి, యాకయ్య, దుర్గయ్య, శ్రీను, మేడ పద్మారావు, రాపాక అంజయ్య, మడిపల్లి దుర్గయ్య, చేరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు, సింగరాజుపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్ద మల్లారెడ్డి మరియు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో నల్ల యాదగిరి, పవన్ కల్యాణ్, చింతల శ్రీనివాస్, గౌరయ్య, రచ్చ సోమయ్య,మడిపెల్లి. సంపత్, కాంగ్రెస్ నాయకులు యువజన నాయకులు తదితరులున్నారు.

## నేడు చౌటుప్పల్ లో యువమోర్చా సదస్సు



**వలిగొండ, మే 3 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో జరగబోయే భువనగిరి పార్లమెంట్ పరిధిలోని చౌటుప్పల్ లో జరిగే నవ యువమోర్చా సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వలిగొండ మండలం భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షులు మందడి రంజిత్ రెడ్డి కోరడం జరిగింది. యువత పెద్ద ఎత్తున పాల్గొని బూర నర్సయ్య గౌడ్ ని భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా యువతను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రేగురి అమరేందర్, అసెంబ్లీ కన్వీనర్ బుంగమట్ల మహేష్, జిల్లాకార్యవర్గ సభ్యులు దంతూరి అరుణ్, మండల ప్రధాన కార్యదర్శి ఆవనగంటి శివకుమార్, పడమటి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు.. పటిష్టంగా నిఘా వ్యవస్థ

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం, మే 3 (నిఘా న్యూస్):** నేరాల నియంత్రణకు పోలీస్ పెట్రోలింగ్, నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో వైరా డివిజన్ పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు,పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,బాధితులకు న్యాయం జరగాలంటే కేసుల దర్యాప్తులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ వుండాలని, నేరం జరిగాక ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. దొంగతనాల నియంత్రణ,చోరి సోత్తు రికవరీ, పాత నేరస్తుల కదలికలపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేస్తూ రాత్రి గస్తీ పెంచాలన్నారు. అదేవిధంగా బస్టాండ్లలో, ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలు విజబుల్ పోలీసింగ్ అమలులో చేయాలని సూచించారు. బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మించిషాపులు తెరవడం వంటి వారిపై సిటీ పోలీసు యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరచాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు, సీసీ కెమెరాల ఉపయోగం, మతు పదార్థాల వలన కలిగే అనార్ధాల,ఆర్థిక పరమైన మోసాలపై అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాలు వేగాన్ని నియంత్రించడానికి రోడ్డుపై బారిగెట్స్ ,కోన్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహనాల తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. లోకసభ ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే గంజాయి, నగదు, మద్యం అక్రమ రవాణాను నియంత్రించాని అన్నారు. చెక్ పోస్ట్ లను విధిగా తనిఖీ చేయాలని, అదేవిధంగా గత ఎన్నికలలో జరిగిన నేరాలను సమీక్షించి ఆయా ప్రాంతాల్లో మరోసారి పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో వైరా ఏసీపీ రహెమాన్, సీసీఆర్బీ ఏసీపీ సాంబరాజు, సిఐలు సాగర్, మధు,ఎస్సైలు పాల్గొన్నారు.

# గబ్బిలాల పేటలో కాంగ్రెస్ ప్రచారం



**జవహర్ నగర్, మే 3 (నిఘా న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి గబ్బిలాల పేటలో ఇంటింటా కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమం మేయర్ శాంతి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ,రాహుల్ గాంధీ ఆరు గ్యారంటీలు ప్రకటించారు. అందులో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల అమలు చేస్తామని అన్నారని గుర్తు చేశారు. తెలంగాణకు కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీల విషయంలో మహిళలకు ఆర్థిక సాయం బస్సులో ఉచిత ప్రయాణం కల్పించిందన్నారు. గత తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు మించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ కోసం ఆత్మ బలిదానాలు చేసుకున్న వారి కుటుంబాలకు ఇంటి స్థలం ఇవ్వాలని ప్రకటించిందని అన్నారు. తెలంగాణ ప్రజలకు మేలు చేసేలా కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తుందని,కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత రెడ్డిని భారి మెజార్టీతో గెలిపించాలని జవహర్ నగర్ ప్రజలను మేయర్ శాంతి గౌడ్ కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమంలో తురుగొండ కొమురయ్య, పద్దెనిమిదోవ డివిజన్ అధ్యక్షులు వారికుప్పల మల్లేష్,మేడ బాబు,మంద శ్రీను,వరికుప్పల నగేష్,మేడ స్వామి,మహిళ అధ్యక్షురాలు శ్రీదేవి,గౌతమి,ఉమా,నవణిత మమత,కవిత దేవి,మానసా కావ్య గబ్బిలాల పేట బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రేకుర్తిలో కాంగ్రెస్ నాయకుల రోడ్ షో



**కరీంనగర్ రూరల్, మే 3 (నిఘా న్యూస్):** కరీంనగర్ లో రేకుర్తిలో గల 19 డివిజన్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రచారంలో భాగంగా కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వలనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఆరోగ్యారంటీల అమలుతో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి సాధించవచ్చని కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన 19 డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జ్ పర్వతం మల్లేశం కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా 19 డివిజన్ ఇంచార్జ్ పర్వతం మల్లేశం మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు చాలా అన్యాయం చేసిందని, తాలు, తరుగు, పేరుతో రైతు కష్టాన్ని దోచుకున్నారని ఈ సీజన్లో రైతులు పండించిన ప్రతి గింజని ఏటువంటి షరతులు లేకుండా పంటలు కొంటున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రజాసంఘాల జేఏసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆవారు లత,ఎక్స్ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, నరేందర్ రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, ఇందిరమ్మ కాలనీవాసులు, బుడగజంగాల కాలనీవాసులు, అంబేద్కర్ కాలనీవాసులు,పెద్ద ఎత్తున మహిళలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మేడ్చల్ మున్సిపాలిటీలో గులాబీ జోరు



**మేడ్చల్, మే 3 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీర్వదించి పంపించిన మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా తెలంగాణ వాదం పార్లమెంటులో గట్టిగా వినిపించాలన్న ప్రజల తరపున పోరాడే ప్రజల అభివృద్ధి కోసం పని చేసే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని గడపగడపకు ప్రచారంలో విజ్ఞప్తి చేశారు. బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి ప్రజలందరి అభ్యున్నతికి కృషిచేసి ప్రజల్లో ఆనందాన్ని నింపారు,కాంగ్రెస్ మాటలు నమ్మే ప్రసక్తే లేదని కచ్చితంగా కారు గుర్తుపై ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు . ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కౌడే నాగేందర్ కురుమ,మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ఎస్పార్టీ ప్రధాన కార్యదర్శి శానాల విష్ణుచారి,మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి పెంజర్ల భాస్కర్ యాదవ్,కౌడే శ్రీశైలం కురుమ,లవంగు శైలేందర్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు విజయ్ కుమార్ చారి, రఘు, ఉద్దెమర్రి రాజు ముదిరాజ్,అత్వెల్లి బాబు గౌడ్,నాచారం బాల మల్లేష్ యాదవ్, రఘు, చింటు,నాగరాజువంజరి,ధృవరాజ్ముదిరాజ్,మనీష్ రెడ్డి,రవి,అఖిల్, సాయి,చింటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు కార్యకర్తలు అభిమానులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలకు బూత్ లెవెల్ శిక్షణ



### ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్.రోహిన్ రెడ్డి

**అంబర్ పేట్, మే 3 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు బూత్ లెవెల్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. చే నంబర్ మహారాణ ప్రతాప్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యులకు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన కార్యచరణను వివరించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఐదు గ్యారెంటీ పథకాలను ప్రతి బూత్ లోని ,ప్రతి ఒక్క ఓటరుకు చేరే విధంగా బూత్ కమిటీ సభ్యులందరూ కృషి చేయాలని చెప్పారు. అనంతరం ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రోహిన్ రెడ్డి సమక్షంలో పెద్ద సంఖ్యలో యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రోహిన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ ప్రతాప్ రెడ్డి, ఇన్చార్జులు అఫ్సర్ యూసుఫ్ జాహీ, వరలక్ష్మి, టిపిసిసి జనరల్ సెక్రటరీ ఆర్.లక్ష్మణ్ యాదవ్, సిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత రోహిత్ టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు గరిగంటి శ్రీదేవి, గరిగంటి శ్రీదేవి, రాంబాబు,పులి జగన్, పి.నారాయణస్వామి, గరిగంటి రమేష్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ, బ్లాక్ ప్రెసిడెంట్ లు, డివిజన్ ప్రెసిడెంట్ లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చింతూరు మన్యం లో పోలీసుల కవాతు



**చింతూరు, మే 3 (నిఘా న్యూస్):** ఈనెల 13వ తేదీన జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో భాగంగా చింతూరు డివిజన్ కేంద్రంలో కేంద్ర బలగాలుతో పోలీస్ కవాతు నిర్వహించారు. సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దివాకర్,చింతూరు సిఐ గజేంద్ర కుమార్ ఎస్సై శ్రీనివాసురావు ఆధ్వర్యంలో చింతూరు ఐటిడిఎ నుండి చట్టి వరకు భారీ కవాతు నిర్వహించారు. కేంద్ర పోలీస్ బలగాలతో పాటుగా స్థానిక పోలీస్ బలగాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇంటి వద్ద ఓటు వేసే కార్యక్రమం ప్రారంభం



**తల్లాడ, మే 3 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వృద్ధులు, వికలాంగులు ఇంటి వద్ద ఓటు వేసే కార్యక్రమాన్ని శు క్రవారం తల్లాడ మండలంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారం, బాలపేట, గోపాలపేట, అన్నారుగూడెం గ్రామాల్లో ఓట్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. మండల సెక్టర్ ఆఫీసర్ అధికారి తాజుద్దీన్, ఎంపీడీవో చంద్రమౌళి తహసిల్దార్ రవి కుమార్, ఎంపీఓ శ్రీదేవి తదితరులు పరిశీలించారు. వికలాంగులు, వృద్ధులు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం దివ్యాంగులు వృద్ధులు ఇబ్బంది పడకుండా ఓట్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పత్రికా స్వేచ్ఛా దినోత్సవం

### ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ



**పాలకుర్తి, మే 3 (నిఘా న్యూస్):** ప్రపంచ పత్రిక స్వేచ్ఛా దినోత్సవం మే 3న సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గూడూర్ లెనిన్ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు పండ్ల పంపిణీ చేశారు, గూడూరు లెనిన్ మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తులందరికీ నివాళులు అర్పిస్తు ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు పత్రిక స్వేచ్ఛా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటూ ప్రపంచ పత్రిక స్వేచ్ఛా దినోత్సవం 1993లో ప్రకటించబడినప్పటి నుండి, ప్రపంచవ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ భావ ప్రకటనా స్వేచ్ఛను సాధించడంలో గణనీయమైన పురోగతి ఉంది. మానవ హక్కులను వినియోగించుకోవడం పత్రికా స్వేచ్ఛతో పాటు స్వతంత్ర, బహుత్వ వైవిధ్యంపై ఆధారపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మాసంపల్లి నాగయ్య,ప్రధాన కార్యదర్శి చేరిపల్లి అశోక్,కమ్మగాని నాగన్న, బండిపల్లి మధు,కొండపల్లి కుమారస్వామి,గాదెపాక కిరణ్, కొత్తకొండ వాసు, వన్నాల ధనుంజయ్, అబ్బోజ్ యాకస్వామి, తుటి పర్శరాములు, గజ్జి సంతోష్ కుమార్, కమ్మగాని వెంకన్న మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మా నాన్న మాత్రమే స్థానికుడు ..!

### నాన్న గెలుపే లక్ష్యంగా తనయుల ప్రచారం



**ఖమ్మం, మే 3 (నిఘా న్యూస్):** బిఆర్ ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ లోక్ సభ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ నామా నాగేశ్వరరావు తనయులు పృధ్వీ తేజ, భవ్యతేజ, సాయిరా%శీ%లు శుక్రవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని 55వ డివిజన్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎంపి అభ్యర్థి బరిలో నిలిచిన ఇతర పార్టీల నాయకులు స్థానికులు కాదని మా నాన్న స్థానికులు అని,మా నాన్న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో పార్లమెంటుకు పంపాలని వారు ఓటర్లను కోరారు. ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన కరపత్రాలను ఓటర్లకు అందజేస్తూ గడప గడపకు వెళ్లి నామ విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు.




రంజిత్ రెడ్డి గెలుపునకు ఇంటింటి ప్రచారం చేస్తున్న బుద్వేల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్ కోరని శ్యామ్, పెంద్యాల శ్రీధర్,నాగరాజు, సి.హెచ్.అమర్నాథ్.

–రాజేంద్రనగర్, మే 3 (నిఘా న్యూస్):



# రేపటి కళాకారులను తీర్చిదిద్దుతున్న సాలభంజిక

### ఘనంగా సాలభంజిక స్టూడియో ఫర్ ఆర్ట్స్ అండ్ పెర్ఫార్మన్స్ వార్షికోత్సవ వేడుకలు

**హైదరాబాద్, మే 3 (నిఘా న్యూస్):** సాలభంజిక స్టూడియో ఫర్ ఆర్ట్స్ అండ్ పెర్ఫార్మన్స్ ఆరవ వార్షికోత్సవ వేడుకలను బుధవారం త్యాగరాయ గాన సభలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సరళ కుమారి మాట్లాడుతూ సాలాభంజిక ఎందరో కళా కారులను తీర్చి దిద్దిందని, మన సంస్కృతి సాంప్రదాయాలను ముందు తరాల వారికి అందించడం అభినందనీయమని అన్నారు. ఒక సంస్థను నిరాటంకగా అరెళ్లు ఒక మహిళ నడపడం అంత సులువైన విషయం కాదని, కేరళ రాష్ట్రం లోనే కాకుండా, హైద్రాబాద్ లో కూడా సాలాభంజిక శాఖలను స్థాపించి నడుపుతున్నారని అభినందించారు. శివ పంచాక్షరీ దశావతారాలు, మండూక శబ్దం, అన్నమాచార్య కీర్తనలు, తరంగం తిల్లాన, నృత్యాలను చిన్నారులు అద్భుతంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నాట్య గురువులు గంటా పద్మజ లంకేశ్, కోన జానకీ మోహన్ రావు, బద్దర్ రావు, డా. ఆరవ ఆంజనేయులు, అడ్డాల నాగేశ్వర రావు, డా. అరవ ఆంజనేయులును ఘనంగా సత్కరించారు. ప్రముఖ నటి రాగిణీ, గంధం బసవ శంకర రావు, ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సంధ్యారాణి విశిష్ట అతిథులుగా హాజరైనారు. సాలాభంజిక వ్యవస్థాపకులు డా. పట్టాలి ధన్య మీనన్, సంస్థ సభ్యులు దీప పట్టాలి, రమా వాణి సుందరి తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారంతో... వ్యక్తి ఆత్మ హత్యాయత్నం

### కూతురుని అమ్ముకున్నాడని గ్రామంలో ప్రచారం



**దమ్మపేట, మే 3 (నిఘా న్యూస్):** తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు అంటూ తీవ్ర మనస్థాపానికి గురై డీజిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన దమ్మపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. దమ్మపేట గ్రామంలో ఇటీవల ఒక విషయమై అదే గ్రామానికి చెందిన ప్రముఖ వేద పండితుడు విజయమారుతి శర్మతో శ్రీనుకి వాగ్వివాదం చోటుచేసుకుంది అయితే ఆనాటినుండి తనపై కొందరు బెదిరింపులకు దిగినట్లు వారికి తాను లోంగక పోయేసరికి గత మూడు రోజులుగా తన కన్నకూతుర్ని రెండున్నర లక్షల రూపాయలకు అమ్ముకున్ననాని తప్పుడు ప్రచారం చేయటమే కాకుండా తనకు తన తల్లితో ఉన్న అభిప్రాయబేధాలను ఆసరాగా చేసుకొని గ్రామంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనితో తనకు జీవితంపై విరక్తి చెంది చనిపోవాలని అనుకున్నట్టు తెలంగాణా శ్రీను వెల్లడించారు.

# కాంగ్రెస్ అభ్యర్థిపై కేసు నమోదు

### బండి సంజయ్ అనని మాటలను అన్నట్లుగా డీప్ ఫేక్ వీడియోల ఆరోపణలు



**కరీంనగర్, మే 3(నిఘా న్యూస్):** కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుపై కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఎఆర్ నమోదైంది. వెలిచాల తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా బండి సంజయ్ అనని మాటలను అన్నట్లుగా డీప్ ఫేక్ వీడియోలు, కాల్ రికార్డింగ్ సృష్టించి దుష్ప్రచారం చేస్తున్నారని బీజేపీ నేత కొట్టె మురళీకృష్ణ ఆరోపించారు. ఈ మేరకు ఆయన వెలిచాలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారికి, పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు.

# హెూటల్‌లో గంజాయి అమ్మకం



**నారాయణపేట, మే 3 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాచ్వర్ గ్రామ శివారులో గల మహాలక్ష్మి దాబాలో వంట పని చేసే అనిల్ పాండే అనే వ్యక్తి మహారాష్ట్ర, రాష్ట్రానికి చెందిన వ్యక్తి దాబాలో పనిచేస్తూ గంజాయి అమ్ముతున్నాడు అన్న పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి గంజాయి పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి విచారణ అనంతరం అట్టి గంజాయి 80 గ్రాములు ఉందని అక్రమంగా గంజాయి నిల్వ ఉంచి అమ్ముతున్న అనిల్ పాండే పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా గంజాయి పొలంలో గాని, పెరటిలో గాని పెంచినా, నిల్వ ఉంచి అమ్మిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## ప్రాజెక్టుల పేరుతో..

# మామ అల్లుడి దోపిడి





- సర్వమతాలను సమానంగా చూసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే
- మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

సంగారెడ్డి, ఏప్రిల్ 3 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోనే సాధ్యమని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్. అన్నారు. శుక్రవారం సంగారెడ్డి నియోజక వర్గం లో హిందు దేవాలయాలు మాజిద్ లల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఒడీఫ్ పరిశ్రమ రేణుకా ఎల్లమ్మ హనుమాన్ దేవాలయం 12 వ వార్షికోత్సవం లో పాల్గొన్నారు. పాసాల్వది గ్రామంలో పంచముఖ శ్రీ చక్ర అలయం సంకీర్తన కార్యక్రమంలో పాల్గొనీ పూజలు చేశారు. అనంతరం సంగారెడ్డి నాల్ సాబ్ గడ్డ మాజిద్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసి చాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మతల సారం ఒక్కటే నని పేర్కొన్నారు. సెక్యులర్ భావాలు కల్గిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదరణ రాష్ట జిల్లా మంత్రుల ఆశీర్వాదం తో ఎంపి అభ్యర్థి గా మీ ముందుకు వచ్చానని తెలిపారు. పేదింటి బిసి బిడ్డను ఆదరించండి కోరారు. బిఅర్ ఎస్ బిజెపి పార్టీలా మోసపు మాటలు నమ్మకూడదనీ అన్నారు. 9 ఎండ్ల పాలన బిజెపి ప్రజలకు ఓరగా బెట్టింది ఏమి లేదని అన్నారు. హిందు ముస్లిం సిక్ సాయి అందరు ఒక్కటే అంటూ సమానత్వం చాటిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. బి అర్ఎస్ ఎస్ ముఖ్యమంత్రి కేసీఅర్ ప్రాజెక్టుల పేరున దోచుకున్నారని తెలిపారు. మామ అల్లుడు హరీష్ ప్రాజెక్టుల పేరున రావ్ పేదల భూములను కోళ్ల గొట్టారని అన్నారు. మల్లన్న సాగర్ నిర్వాసిత రైతులను నిండా ముంచారని అన్నారు. నిరుద్యోగులను ఉద్యమకారులను ఉద్యోగులను మోసం చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అరు గ్యారంటీ తప్పక అమలవుతాయని అన్నారు. ఆగస్టు 15 వ తేదీన 2 లక్షల రుణమాఫీ ప్రభుత్వం చేయనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిఐఐసి చెర్మెన్ నిర్మల జగ్గారెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో రంజిత్ రెడ్డి కుట్రలు

### రంజిత్ రెడ్డి ఎంత ప్రయత్నించినా తన విజయాన్ని అడ్డుకోలేరు : కొండా విశ్వేశ్వర్ రెడ్డి



రాజేంద్రనగర్, మే 3 (నిఘా న్యూస్): భారతదేశాన్ని 2047 నాటికి ప్రపంచంలో అగ్ర భాగన నిలపడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమన్నారు. చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ డివిజన్ లోని లక్ష్మీనగర్ పార్క్ లో మార్నింగ్ వాకర్స్ ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడుతున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ మాత్రమే అన్నారు. దేశాన్ని ఆర్థిక పథంలో నడుపుతున్న మోదీని మరోసారి ప్రధానిని చేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. తొలిసారి ఓటుహక్కును వినియోగించుకో బోతున్న యువతీ, యువకులు తమ అమూల్యమైన ఓటును దేశానికి గర్వకారణంగా నిలుస్తున్న నరేంద్ర మోదీకి మాత్రమే వేయాలని అభ్యర్థించారు. రంజిత్ రెడ్డి కుట్రలు ఎదుర్కొంటా తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి కుట్రలు మొదలుపెట్టారని ఆరోపించారు. చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేరు గల నలుగురు అభ్యర్థులను నిలబెట్టి ప్రజలను అయోమయానికి గురి చేసే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. రంజిత్ రెడ్డి ఎంత ప్రయత్నించినా తన విజయాన్ని అడ్డుకోలేరని కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. మార్నింగ్ వాక్‌లో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




- బీఆర్ఎస్ లీడర్ల గుండెల్లో...
- దళిత బందు కలెక్షన్ల గుబులు
- దళిత బందు, సంక్షేమ పథకాలు ఇప్పిస్తామని నేతల డబ్బుల వసూళ్లు

**పెబ్బేరు, మే 3 (నిఘా న్యూస్):** దళిత బంధు ఇప్పిస్తామని చెప్పి దళితుల దగ్గర డబ్బులు వసూలు చేసిన కొందరు గులాబీ నాయకుల గుండెల్లో గుబులు మొదలైంది. మళ్ళీ తమ ప్రభుత్వమే వస్తుందనే నమ్మకంతో దళిత బంధు, బిసి బంధు,గృహలక్ష్మి పథకాలు ఇప్పిస్తామని కలెక్షన్లు చేసిన కొందరు పెబ్బేరు మండల బిఆర్ఎస్ నాయకులకు ప్రభుత్వం మారడంతో మింగుడు పడటం లేదు. ఎన్నికల ముందు కొందరు కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని చూసుకొని దళిత బంధు ఇప్పిస్తామని కలెక్షన్లు చేశారు. అటుపిమ్మట రాజకీయ పరిస్థితులను బట్టి కాంగ్రెస్ అభ్యర్తి మేఘారెడ్డి ఓడిపోతారని, మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి ముందుచూపుతో బిఆర్ఎస్‌లో చేరారు. అలాంటి అవకాశవాద నాయకులు వసూలు చేసిన డబ్బులు కూడా ఎన్నికల సమయంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తన గెలుపుకి అవినీతి మరక అంటకూడదనే భయంతో అప్పు చేసి మరీ రిటన్ ఇవ్వాల్సి వచ్చింది. ప్రజల తీర్పు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడం తో తొందరపడి గోడదూకిన నాయకులు మళ్ళీ వెనుక చూపులు స్టార్ట్ చేశారు. ఇదిలా ఉంటే కలెక్షన్ల గండం నుంచి బయటపడటం ఎలా అని బిఆర్ఎస్ లీడర్లు ఆలోచిస్తున్నారు. దళితబంధు లబ్దిదారుల ఎంపిక గత ప్రభుత్వం మాదిరిగా ఎమ్మెల్యేలకే ఉంటుందా లేక అధికారుల చేతిలోకి వెళుతుందా అనేది తెలియక ఏమౌంతుందో అనే భయంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఎమ్మెల్యేలకు ఇవ్వకుంటే తాము వసూలు చేసిన డబ్బులు తిరిగి ఇవ్వాల్సి ఉంటుందని, లేకుంటే రాజకీయంగా డామేజ్ అవుతామని ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ నుంచి వసూలు చేసిన వారిలో కూడా అలాంటి భయమే ఉన్నా అధికారం ఉంది కనుక ఈసారి గాకుంటే మళ్ళీ సారి ఇప్పిస్తామనే కప్పదాట్లకు అవకాశం ఉన్నందున ఊపిరి పీల్చుకుంటున్నారు. బీఆర్ఎస్ నుంచి కలెక్షన్లు చేసిన వారిలో కొందరు లీడర్లు కాంగ్రెస్‌లో చేరి పొంచిఉన్న రాజకీయ గండం నుంచి బయట పడేందుకు మార్గాలు వెదుకు తున్నట్లు సమాచారం అధికార పార్టీ అయితే రక్షణ కవచంలా ఉంటుందని భావిస్తూ పార్లమెంట్ ఎన్నికలకు ముందే గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పే యోచనలో ఉన్నట్లుగా విశ్వసనీయ సమాచారం. మరోవైపు కాంట్రాక్టర్ల చూపు కాంగ్రెస్ వైపు అని ప్రచారం జరుగుతోంది. డైరెక్టుగా కాంగ్రెస్ కండువా కప్పుకోవడమా లేక చేతిలో ఎమ్మెల్యే ఉన్నారు కనుక బిఆర్ఎస్‌లోనే కొనసాగుతూ లోకల్ కాంగ్రెస్ లీడర్లతో సఖ్యతగా ఉండి తమ పనులు కానిచ్చుకోవాలనే ఎత్తుగడతో ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నట్లుగా తెలుస్తోంది. రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో ఆ ప్రభావంతో పార్లమెంట్ ఎన్నికలనాటికి కాంగ్రెస్‌లోకి వలసలు జోరందుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.



మాజీ కేంద్రమంత్రి గవర్నర్ బండారు దత్తాత్రేయ సమీప బంధువులైన,తెలంగాణ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బిజెపి సీనియర్ నేత లాల్ బహదూర్ శాస్త్రి- పద్మ కుమారుడు మల్లికార్జున మీనాక్షి, వివాహ రిసెప్షన్ వేడుకలకు హాజరైన ప్రముఖులు. ఈ సందర్భంగా నూతన జంటను ఆశీర్వదించిన వారిలో కడారి రాహుల్ కడారి భవాని తదితరులు ఉన్నారు.
– హైదరాబాద్, మే 3 (నిఘా న్యూస్):



సికింద్రాబాద్ బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి వారసిగూడ చౌరస్తాలో జీపు యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి తో మాజీ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ సినీ నటుడు సాయికుమార్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.
– వారాసిగూడ మే 3 (నిఘా న్యూస్):

# కొండాను కలవాలంటే... అపాయింట్మెంట్ ఉండాల్సిందే

### కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి




**గండిపేట, మే 3(నిఘా న్యూస్):** బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అవకాశ రాజకీయం చేస్తున్నాడని మతం కులం,దేవుళ్ళ,పేరుతో ప్రజలను మభ్యపెట్టే ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి అన్నారు. గండిపేట మండలం గండిపేట చౌరస్తా నుండి నార్సింగి వరకు రాజేంద్రనగర్ అసెంబ్లీ ఇన్చార్జి కస్తూరి నరేందర్,రాష్ట్ర పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్,గండిపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ యాదవ్ ఆద్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీలో రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండిపేట సాక్షిగా కొండని ఎన్నికల్లో బండకి కొట్టుడే అని కొండకు డిపాజిట్ కూడా రాకుండా చేయాల్సిన బాధ్యత ఓటరు మహాశయులపై ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా ఇంటింట ప్రచారం చేస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి రంజిత్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గండిపేట్ మండలం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపల్ డ్రైవరు వ్యక్తిగత కారు

### జోరుగా బిల్లులు పెడుతున్న మున్సిపల్ కమిషనర్




తూప్రాన్, మే 2 (నిఘా న్యూస్): యువర్ హాల్లోకి వెళితే మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ కాజా మొయినుద్దీన్ రూటే సపరేటు. కమిషనర్ కారు టాక్సీ ప్లేట్ కారు వాడాల్సి ఉంటుంది కానీ నిబంధనను ఉల్లంఘించి తూప్రాన్ కమిషనర్ పర్సనల్ వాహనాన్ని వాడుకుంటూ నెలసరి అద్దె తీసుకుంటూ డీజిల్ మున్సిపాలిటీకి సంబంధించిన కార్మికుడు యాదగిరినీ పర్సనల్ డ్రైవర్ గా వాడుకుంటూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వాడుకుంటున్నారని మీడియా కమిషనర్ ను వివరణ కోరగా గతంలో నుండి పాత కార్లు వాడుకోవడం జరుగుతుందని మీడియాతో తెలిపారు. అధికారులు ఇప్పటికైనా గత కొన్ని సంవత్సరాల నుండి కారు డ్రైవరు డీజిల్ బిల్ ఎంక్వయిరీ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజా సంఘాలు తెలిపారు.

# ఎట్టకేలకు బోనులో చిక్కిన చిరుత

### శంషాబాద్ ఎయిర్ పోర్ట్ రన్ వే దూకిన చిరుత






**శంషాబాద్, మే 3(నిఘా న్యూస్):** గత ఐదు రోజులు క్రితం గొల్లపల్లి పరిసర ప్రాంతంలోని విమానాశ్రయం ప్రహరీ గోడను దూకి విమానాశ్రయంలోకి ప్రవేశించిన చిరుత, అటవీ శాఖ అధికారులకు ముచ్చెమటలు పట్టించిన చిరుత చివరకు బోనులో చిక్కింది. చిరుతను బంధించేందుకు ఐదు బోనులు, 20 ట్రాప్ కెమేరాలను ఏర్పాటు చేసి,చిరుతను బంధించెందుకు బోనులో ఎరగా మేకలను ఏర్పాటు చేశారు. ఐదు రోజులుగా బోను వరకు వచ్చివెళ్ళిన చిరుత చివరకు చిక్కింది. ఐదు రోజులు క్రితం గొల్లపల్లి మీదుగా ఎయిర్పోర్ట్ వైపు వచ్చి ఫెన్సింగ్ దూకి రన్ వే పైకి వచ్చిన చిరుత. అలారాలు మ్రోగడంతో సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు చిరుత ఫెన్సింగ్ దూకినట్లు గుర్తించారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విమానాశ్రయం చేరుకుని 5,బోనులు 20,ట్రాప్ కెమెరాలు ఏర్పాటు ఏర్పాటు చేశారు. బోనులో చిక్కిన చిరుతను ఎయిర్పోర్ట్ నుంచి నెహ్రూ జూపార్క్ తరలించి వైద్య పరీక్షలు నిర్వహించి ఒకరోజు పాటు పర్యవేక్షణలో ఉంచనున్న జూ అధికారులు. తర్వాత నల్లమల అడవిలో వదిలేస్తామన్న అటవీ శాఖ అధికారులు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com